




www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

MONDAY 02ND MARCH 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 329 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 02 మార్చి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 329 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో 100 అంతర్జాతీయ విమానాల రద్దు



2వ పేజిలో..

# ముంచుకొస్తున్న చమురు ముప్పు

- రిఫైనరీల వద్ద 15 రోజులకు సరిపడా నిల్వలు
- మూసుకుపోయిన హోర్ముజ్ జల సంధి
- సగం భారత చమురు దిగుమతులకు బ్రేక్
- రెండు నెలలకు సరిపడా క్రూడాయిల్
- 100 డాలర్ల దిశగా బ్యారల్ చమురు!



న్యూఢిల్లీ: మరోసారి చమురు ముప్పు ముంచుకొస్తోంది. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడితో ఊహించినట్టే ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. దీంతో మన దేశం రోజూ దిగుమతి చేసుకునే 50 లక్షల బ్యారళ్ల చమురు సరఫరాలో సగానికి బ్రేక్ పడింది. ఇదే సమయంలో సౌదీ అరేబియా, కువైట్, ఇరాన్, ఇరాక్, యూఏఈ, ఖతార్ దేశాలకు జరిగే మన ఎగుమతులకూ బ్రేక్ పడనుంది.

### భారీగా నిల్వలు

తాజా పరిస్థితుల నేపథ్యంలో మన దేశ చమురు అవసరాలకు ఇప్పటికిప్పుడు పెద్దగా వచ్చే ముప్పేమీ కనిపించడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, కర్ణాటకలోని మంగళూరు, పాదూరుల్లోని వ్యూహాత్మక చమురు నిల్వల కేంద్రాల్లో రెండు నెలల దేశ అవసరాలకు సరిపడా ముడి చమురు (క్రూడాయిల్) నిల్వలు ఉన్నాయి. దీనికి తోడు దేశంలోని పెట్రోలియం రిఫైనరీల వద్ద 15 రోజుల అవసరాలకు సరిపడా పెట్రో ఉత్పత్తుల నిల్వలు ఉన్నాయి. దీంతో ఈ ఉద్రిక్తతలు ఎంత తీవ్రమైనా మరో రెండు నెలల వరకు మన దేశ ముడి చమురు, పెట్రో ఉత్పత్తుల అవసరాలకు ఢోకా ఉండదని భావిస్తున్నారు. అయితే ఎల్ఎన్‌జీ, ఎల్‌పీజీ సరఫరాలకు మాత్రం బ్రేక్ పడి వాటి ధరలు చుక్కలంటే ప్రమాదం కనిపిస్తోంది.

### ధరలకు రెక్కలు?

ప్రస్తుతం బ్రెంట్ రకం బ్యారల్ ముడి చమురు అంతర్జాతీయ మార్కెట్లో 73 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. తాజా పరిణామాల నేపథ్యంలో సోమవారం ఇది 15 డాలర్ల వరకు ఎగిసిపడే ప్రమాదం ఉందని మార్కెట్ వర్గాల అంచనా. ఈ ఉద్రిక్తతలకు ఇప్పట్లో తెరపడకపోతే బ్యారల్ ముడి చమురు ధర త్వరలో 100 డాలర్లకు చేరినా ఆశ్చర్యం లేదని అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థ యూబీఎస్ ఒక నివేదికలో పేర్కొంది.

### ప్రత్యామ్నాయాలు

భారత ముడి చమురు దిగుమతుల్లో దాదాపు 45 శాతం పశ్చిమాసియా దేశాలైన

మిగతా 2వ పేజిలో..



# ఇరాన్, గల్ఫ్ ప్రాంతాల్లోని.. తెలుగు వాళ్లు అప్రమత్తంగా ఉండాలి

- ఆ దేశాల్లోని భారత ఎంబసీకాన్సులేట్‌లతో సంప్రదింపులు జరపాలి
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచన
- గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: మహేశ్ గౌడ్

హైదరాబాద్, మార్చి 1 అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతోన్న నేపథ్యంలో ఇరాన్‌తో పాటు గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలుగు ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. యుద్ధం కొనసాగుతున్నట్టు వస్తున్నట్టు వస్తున్న వార్తల దృష్ట్యా భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఆయా దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటున్నదని పేర్కొన్నారు. ఇరాన్, ఇతర గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2వ పేజిలో..



# సెమీస్‌కు భారత్..

- వర్చువల్ నాకౌట్‌లో విండీస్‌పై ఘనవిజయం
- శాంసన్ చిరస్మరణీయ ఇన్నింగ్స్
- ముగిసిన సూపర్-8 దశ

కోల్‌కతా : భారత క్రికెట్ అభిమానుల ఉత్కంఠకు తెర! టీ20 ప్రపంచకప్‌లో సెమీస్ చేరాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా బ్యాట్‌తో అదరగొట్టింది. బంతితో అంచనాలను అందుకోలేకపోయినా బ్యాట్‌తో మాత్రం సత్తాచాటింది. భారత క్రికెట్ మక్కాగా పిలుచుకునే ఈడెన్ గార్డెన్స్‌లో వర్చువల్ నాకౌట్‌గా సాగిన పోరులో వెస్టిండీస్‌ను 5 వికెట్ల తేడాతో చిత్తుచేసి సెమీస్‌కు అర్హత సాధించింది. విండీస్ నిర్దేశించిన 196 పరుగుల భారీ ఛేదనలో వికెట్‌కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ (50 బంతుల్లో 97 నాటౌట్, 12 ఫోర్లు, 4 సిక్స్‌లు) తన కెరీర్‌లోనే అత్యంత విలువైన ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. అతడి మెరుపులతో ఛేదనను సూర్య సేన..19.2 ఓవర్లలో 5 వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. శాంసన్‌కే 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. అంతకుముందు భారత ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ సమష్టిగా ఆడి 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 195 రన్స్ చేసింది. రోస్టన్ ఛేజ్ (25 బంతుల్లో 40, 5 ఫోర్లు, 1 సిక్స్),

మిగతా 2వ పేజిలో..

# యూఏఈపై దాడులను ఖండిస్తున్నా: మోదీ



న్యూఢిల్లీ, మార్చి 1: ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించారు. యూఏఈపై జరిగిన దాడులను ఆయన ఖండించారు. యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్‌తో తాను ఫోన్ ద్వారా మాట్లాడానంటూ మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దాడుల్లో ప్రాణ నష్టంపై ఆయన సంతాపం తెలిపారు. కష్ట సమయంలో యూఏఈ వెన్నంటే భారత్ ఉంటుందన్నారు. యూఏఈలో ఉంటోన్న భారతీయులకు సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నందుకు నహ్యాన్‌కు ధన్యవాదాలు

మిగతా 2వ పేజిలో..

# నేడు అనంతగిరికి రాహుల్

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి హాజరు
- పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం
- డీసీసీ అధ్యక్షులు, కుటుంబ సభ్యులతో ముఖాముఖి
- టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీతోనూ భేటీ



హైదరాబాద్/వికారాబాద్, మార్చి 1 ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సోమవారం వికారాబాద్ జిల్లాలోని

మిగతా 2వ పేజిలో..

# విధ్వంసమే రేవంత్ విధానం

## ఇళ్లు కూలగొట్టి.. భూములు ఆక్రమించి..పేదల జీవితాలను నాశనం చేస్తున్నారు: కేటీఆర్

హైదరాబాద్ సిటీ, నార్సింగ్, మార్చి 1 'ఇళ్లు కూలగొట్టడం.. భూములు

మిగతా 2వ పేజిలో..

# దుబాయిలో భయంభయం

- నగరంపై ఆదివారం కూడా ఇరాన్ దాడులు.. పేలుళ్లతో భయకంపితులైన ప్రజలు
- దాడిని తిప్పికొట్టామన్న ప్రభుత్వం
- డ్రోన్ శకలాలు పడి ఇద్దరికి గాయాలు
- ఐకానిక్ బుర్జ్ అల్ అరబ్‌లో మంటలు



హైదరాబాద్ మార్చి1 పర్యాటకులు, ధనవంతులు, వ్యాపారాలకు స్వర్గధామంగా గుర్తింపు పొందిన దుబాయి నగరం ఇరాన్ ప్రతీకార దాడులతో వణికిపోయింది. శనివారం నుంచి క్షిపణులు, డ్రోన్లతో వరుస దాడులు చేస్తున్న ఇరాన్.. ఆదివారం కూడా దాడి చేసింది. ఈ దాడులను సమర్థంగా తిప్పికొట్టామని దుబాయి ప్రభుత్వం ప్రకటించినప్పటికీ.. నిత్యం ప్రశాంతంగా ఉండే నగరంలో భారీ పేలుళ్ల శబ్దాలు, మంటలు, ఆకాశంలోకి లేస్తున్న దట్టమైన పొగ.. స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. చాలామంది స్థానికులు, పర్యాటకులు దాడులకు సంబంధించిన వీడియోలను సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయంగా ఉందని చెప్పారు. ముందుజాగ్రత్తగా ప్రజలను ఇళ్లలోనే ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఇరాన్ నుంచి వచ్చిన క్షిపణులు, డ్రోన్లన్నింటినీ కూల్చివేశామని ప్రకటించింది. అయితే, జెబెల్ అలీ పోర్టు సమీపంలో ఇరాన్ ప్రయోగించిన ఓ డ్రోన్ పడి భారీగా మంటలు చెలరేగాయి. దుబాయి గగన రక్షణ వ్యవస్థ కూల్చివేసిన ఇరాన్ డ్రోన్ శకలాలు పడటంతో పామ్ హోటల్‌లో స్వల్పంగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయని, వారు ఆస్పత్రిలో కోలుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

### బుర్జ్ అల్ అరబ్‌ను తాకిన డ్రోన్ శకలాలు

ఇరాన్ దాడితో దుబాయిలోని ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన భవనాలుగా గుర్తింపు పొందిన బుర్జ్ ఖలీఫా, బుర్జ్ అల్ అరబ్‌లకు ముప్పు

మిగతా 2వ పేజిలో..



# ఈ వేసవి మరింత 'హాట్'!

## మార్చి నుంచి మే వరకూ ఎండల మంటలు

హైదరాబాద్ మార్చి1 ఈసారి వేసవిలో ఎండలు 'మంట' లు రేపనున్నాయి! దేశంలోని చాలా ప్రాంతాలతో పాటు రాష్ట్రంలో ప్రస్తుత వేసవిలో సాధారణం కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ, విపత్తుల నిర్వహణ సంస్థలు వెల్లడించాయి. మార్చి నుంచి మే మధ్య ఉత్తరాంధ్ర తప్ప రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో సాధారణం లేదా అంతకంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ పేర్కొంది. మార్చి నెలలో ఉత్తర, మధ్య కోస్తా వరకు సాధారణంగా, దక్షిణ కోస్తా, రాయలసీమలోని ఎక్కువ ప్రాంతాల్లో సాధారణం లేదా అంతకంటే ఎక్కువగా ఎండలు ఉండే అవకాశం ఉందని అంచనా వేసింది. దక్షిణాంధ్రలో సాధారణం కన్నా ఎక్కువ రోజుల పాటు వడగాడ్పులు వీచే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ

మిగతా 2వ పేజిలో..

# ఇరాన్, గల్ఫ్ ప్రాంతాల్లోని.. తెలుగు వాళ్లు అప్రమత్తంగా ఉండాలి

➤ మొదటి పేజీ తరువాయి

నిరంతరం పరిశీలిస్తున్నదని తెలిపారు. ఆయా దేశాల్లో ఉన్న భారత ఎంబసీలు, కాన్సులేట్‌లతోనూ సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని సీఎం రేవంత్ ఆకాంక్షించారని ఆయన కార్యాలయం ఆదివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

### గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: మహేశ్ గౌడ్

గల్ఫ్‌దేశాల్లో నివసిస్తున్న తెలుగువారు అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచించారు. అవసరమైతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకుని తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గల్ఫ్ కార్మికుల కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం కార్మికులకు అన్ని రకాలుగా అండగా ఉంటుందని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఈ వేసవి మరింత 'హాట్'!

➤ మొదటి పేజీ తరువాయి

సంస్థ హెచ్చరించింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు రాయలసీమ, ఉత్తరాంధ్రలోని కొన్ని జిల్లాల్లో సాధారణం కన్నా ఎక్కువ నమోదయ్యే అవకాశం ఉందని సంస్థ ఎండీ ప్రఖర్‌జైన్ తెలిపారు.

### దేశంలో పరిస్థితి ఇదీ..

మార్చి ప్రారంభం నుంచి దేశంలోని పలు ప్రాంతాల్లో ఎండలు పెరగనున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. గుజరాత్, మహారాష్ట్రలో కొన్ని ప్రాంతాలు, కోస్తాంధ్రలో మధ్యనున్న ప్రాంతాల్లో వడగాడ్పులు వీస్తాయి. ఏప్రిల్, మే నెలల్లో దక్షిణ భారతంలోని తమిళనాడు నుంచి మధ్య, తూర్పు భారతంలో బీహార్, దానికి ఆనుకుని తూర్పు ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, హరియాణా, గుజరాత్, మహారాష్ట్రల్లోని పలు ప్రాంతాల్లో అనేక రోజులు వడగాడ్పులు కొనసాగనున్నాయి. మార్చి నుంచి మే వరకు ఉత్తర కోస్తాంధ్ర, దానికి ఆనుకుని తెలంగాణ, తూర్పు రాజస్థాన్ తదితర ప్రాంతాల్లో తప్ప దేశంలోని అనేక ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

### బలహీనమవుతున్న లానినా

ఇదిలా ఉండగా ప్రస్తుతం పసిఫిక్ మహాసముద్రంలో భూమధ్య రేఖకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో బలహీనమైన లానినా కొనసాగుతోంది. దీని ప్రభావంతో పసిఫిక్ మహాసముద్రంలో తూర్పు, మధ్య ప్రాంతంలో ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదవుతున్నాయి. అయితే రానున్న రోజుల్లో లానినా బలహీనపడుతుందని అంతర్జాతీయ వాతావరణ మోడళ్లు అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్, మే నెలలో పసిఫిక్ మహాసముద్రంలో తటస్థ పరిస్థితులు ఏర్పడుతాయని, దీంతో దేశంలో ఎండలు క్రమేపీ పెరుగుతాయని వాతావరణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. వేసవిలో ఏటా మాదిరిగా ఈ ఏడాది కూడా ఉష్ణోగ్రతలు, వడగాడ్పుల తీవ్రత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో 100 అంతర్జాతీయ విమానాల రద్దు

న్యూఢిల్లీ, మార్చి 1: పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో విమానయాన కంపెనీలు ఆ ప్రాంతానికే కాకుండా ఇతర ప్రాంతాలకు భారీ స్థాయిలో తమ విమాన సర్వీసులను రద్దు చేశాయి. దీంతో వేలాది మంది ప్రయాణికులు విమానాశ్రయాల్లో చిక్కుకున్నారు. ఎయిర్ ఇండియా పశ్చిమాసియాలోని దేశాలకు అన్ని విమానాలను రద్దు చేసింది. ఎయిర్ ఇండియా 50 అంతర్జాతీయ విమానాలను రద్దు చేసింది. సంస్థ రద్దు చేసిన వాటిలో ముంబై-లండన్, ఢిల్లీ-బర్మింగ్‌హామ్, ఢిల్లీ-ఆమ్‌స్టర్‌డామ్, ఢిల్లీ-జూరిచ్, ఢిల్లీ-మిలాన్, ఢిల్లీ-వియన్నా, బెంగళూరు-లండన్(హీత్రూ), ఢిల్లీ-కోపెన్‌హాగెన్, ఢిల్లీ-లండన్ (హీత్రూ), ఢిల్లీ-ఫ్రాంక్‌ఫర్ట్, ఢిల్లీ-న్యూయార్క్, ముంబై-న్యూయార్క్, ముంబై-నెవార్క్, ఢిల్లీ-చికాగో, ఢిల్లీ-టొరంటో, ముంబై-ఫ్రాంక్‌ఫర్ట్, ఢిల్లీ-పారిస్ మధ్య రాకపోకలు సాగించే విమానాలు కూడా ఉన్నాయి. ఆదివారం ఢిల్లీ విమానాశ్రయంలో కనీసం 100 అంతర్జాతీయ విమానాలు రద్దయ్యాయి. ఇందులో 60 వెళ్లే, 40 వచ్చే విమానాలున్నట్లు తెలుస్తోంది. ఇక చెన్నై, గల్ఫ్ దేశాల మధ్య 18 అంతర్జాతీయ విమానాలు రద్దయినట్లు చెన్నై విమానాశ్రయ వర్గాలు తెలిపాయి. దుబాయ్-తిరుచిరాపల్లి సెక్టార్‌లో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం ఆదివారం రద్దయినట్లు తిరుచిరాపల్లి ఎయిర్‌పోర్ట్ పేర్కొంది. కేరళలోని నాలుగు విమానాశ్రయాల నుంచి గల్ఫ్‌కు వెళ్లాల్సిన మెజారిటీ విమానాలు రద్దయ్యాయి. గల్ఫ్ దేశాలకు తిరువనంతపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి వెళ్లాల్సిన 37 అంతర్జాతీయ విమానాలు శనివారం మధ్యాహ్నం నుంచి రద్దయ్యాయి. ఇందులో ఆదివారానికి సంబంధించిన 26 విమానాలున్నాయి. కన్నూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన ఆరు విమానాలు ఆదివారం రద్దయ్యాయి. కొచ్చిన్ విమానాశ్రయం నుంచి 35, కాలికట్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి గల్ఫ్‌కు వెళ్లే దాదాపు 10 విమానాలు రద్దయ్యాయి. కాగా పశ్చిమాసియాలోని పలు దేశాలు తమ గగనతలాలను మూసివేయడం వల్ల ఆదివారం 444 అంతర్జాతీయ విమానాలను దేశీయ విమానయాన సంస్థలు రద్దు చేసే అవకాశం ఉందని పౌర విమానయాన శాఖ వెల్లడించింది.

# విధ్వంసమే రేవంత్ విధానం

➤ మొదటి పేజీ తరువాయి

ఆక్రమించడం.. రియల్ ఎస్టేట్ దందా చేయడం.. దాని కోసం పేదల జీవితాలు నాశనం చేయడమే రేవంత్‌రెడ్డికి తెలిసిన పాలన' అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ బుల్డోజర్ రాజ్యం నడుస్తోందని, రెండేళ్ళ ఈ పార్టీ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్నారు. మూసీ దండి మార్చ్ కార్యక్రమంలో భాగంగా ఆయన పలు కుటుంబాలతో కలిసి బైరాగిగూడ, హైదర్‌షా కోట్, కేకే నగర్ నుంచి మధుపార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ వరకు 3.5 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. అనంతరం మధుపార్క్ అపార్ట్‌మెంట్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ బుల్డోజర్ రాజ్యంపై విమర్శలు చేస్తోన్న రాహుల్‌గాంధీ.. డబ్బు సంచుల కోసం తెలంగాణలో రేవంత్ చేస్తోన్న బుల్డోజర్ అరాచకాలను పట్టించుకోవడం లేదన్నారు. మూసీ బఫర్ జోన్‌పై రకరకాల మాటలు చెబుతున్న కాంగ్రెస్.. గతంలో ఇక్కడి అపార్ట్‌మెంట్లకు ఎలా అనుమతి ఇచ్చిందని, అప్పటి అధికారులు, నాటి కాంగ్రెస్ నాయకులను చెప్పుతో కొట్టాలా..? అని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టులో ఏ ఒక్క ఇల్లు కూలగొట్టినా ఊరుకొనే ప్రసక్తే లేదన్నారు.

# ముంచుకొస్తున్న చమురు ముప్పు

➤ మొదటి పేజీ తరువాయి

సౌదీ అరేబియా, ఇరాక్, కువైట్, యూఏఈ దేశాల నుంచి వస్తోంది. అమెరికా ఆంక్షలతో ఇరాన్ నుంచి దిగుమతుల దాదాపుగా ఆగిపోయా యి.అయితే ఇప్పుడు ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేయడంతో సౌదీ అరేబియా, ఇరాక్, కువైట్, యూఏఈ నుంచి వచ్చే దిగుమతులకూ బ్రేక్ పడింది. దీంతో మన దేశంలో తప్పనిసరిగా ప్రత్యామ్నాయాలు చూసుకోక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. అమెరికా, రష్యా, వెనెజువెలా, బ్రెజిల్ నుంచి దిగుమతి చేసుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే ఈ దేశాల నుంచి కొనుగోలు చేసే ముడి చమురు మన దేశానికి చేరేందుకు ఎంత లేదన్నా 30 నుంచి 45 రోజుల సమయం పడుతుంది. అదే గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటే 5 నుంచి 7 రోజుల్లో భారత రేవులకు చేరుతుంది. అయితే ఈ దేశాలు మన రోజువారీ చమురు దిగుమతులైన 50 లక్షల బ్యారళ్ల సగం మొత్తాన్ని భర్తీ చేయగలవా? అన్నది పెద్ద ప్రశ్న.

### ముందున్న మార్గం?

వాణిజ్య ఒప్పందం కోసం ట్రంప్ సర్కారు ఒత్తిడికి లొంగి మన దేశం ఇప్పటికే రష్యా చమురు దిగుమతులను భారీగా తగ్గించింది. ఇప్పుడు ఒట్టు తీసి గట్టు మీద పెట్టి రష్యాను ఆశ్రయించడం ఒక్కటే సరైన మార్గంగా కనిపిస్తోంది. దీనికి తోడు పెద్దమొత్తంలో చమురు నిల్వలతో అనేక రష్యా నౌకలు కొనుగోలుదారుల కోసం అరేబియా, హిందూ మహాసముద్రంలో వేచి చూస్తున్నాయి. అయితే ట్రంప్ సర్కారు ఇందుకు మన దేశాన్ని అనుమతిస్తుందా? లేదా? అనేది పెద్ద ప్రశ్న. ఒకవేళ అనుమతించక పోతే మోదీ సర్కారు కత్తి మీద సాము చేయక తప్పదు.

### బియ్యం ఎగుమతులపై జరజాగ్రత్త

తాజా పరిణామాల నేపథ్యంలో గల్ఫ్ దేశాలకు మన దేశం నుంచి జరిగే బియ్యం ఎగుమతులూ ప్రమాదంలో పడ్డాయి. కాస్ట్, ఇన్సూరెన్స్, ఫ్రైట్ (సీఐఎఫ్) పద్ధతిలో ఈ దేశాలకు బియ్యం ఎగుమతి చేసే సంస్థలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని భారత బియ్యం ఎగుమతిదారుల సమాఖ్య (ఐఆర్ఈఎఫ్) తన సభ్యులను కోరింది. రవాణా ఖర్చులు, ఇన్సూరెన్స్ ప్రీమియం పెరిగిపోయే ప్రమాదం ఉన్నందున ఈ ఆప్షన్‌ను అసలు ఎంచుకోవద్దని హెచ్చరించింది. సీఐఎఫ్ పద్ధతిలో ఎగుమతి చేసే వస్తువుల ఖర్చులు, నౌకా రవాణ, బీమా ప్రీమియం ఖర్చులు ఎగుమతిదారుడే భరించాలి.

### బులియన్ ధరలు మరింత పైకి!

పశ్చిమాసియాలో నెలకొన్న తాజా ఉద్రిక్తతలతో బంగారం, వెండి ధరలు ఈ వారం 3 నుంచి 6 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాల అంచనా. ఆదివారం రాత్రి ఔన్స్ మేలిమి బంగారం అంతర్జాతీయ మార్కెట్లో 5,280 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అయితే ఈ సమస్యకు ఏదైనా సత్వర దౌత్య పరిష్కారం లభిస్తే వారాంతంలో లాభాల స్వీకరణకూ అవకాశం ఉందని భావిస్తున్నారు.

# దుబాయిలో భయంభయం

➤ మొదటి పేజీ తరువాయి

ఏర్పడింది. శనివారం రాత్రి ఇరాన్ డ్రోన్ శకలాలు బుర్జ్ అల్ అరబ్ భవనాన్ని తాకటంతో అది స్వల్పంగా దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. ముందు జాగ్రత్తగా ఈ రెండు భవనాలను అధికారులు ఖాళీ చేయించారు. ఆదివారం తెల్లవారుజామున మూడు భారీ పేలుళ్లు వినిపించాయని స్థానికులు చెప్పారు. కృత్రిమంగా సృష్టించిన విలాసవంతమైన పామ్ జుమైరా దీవిలో కూడా డ్రోన్ పడటంతో మంటలు చెలరేగాయి. కాగా, నగరంలో పరిస్థితి అంతా మామూలుగానే ఉందని దుబాయి మీడియా కార్యాలయం ప్రకటించింది.

### అతిపెద్ద ఆస్పత్రి సిద్ధం

అత్యవసర వైద్యసేవల కోసం దుబాయిలో 1,200 పడకల రషీద్ ప్రభుత్వాసుపత్రిని సిద్ధం చేసినట్లు అక్కడ సేవలందిస్తున్న ఓ భారతీయ వైద్యుడు చెప్పారు. 400మంది నర్సింగ్ సిబ్బంది, 200మందికిపైగా వైద్యులను ఉంచినట్లు తెలిపారు. నగరంలో వందలకొద్ది అంబులెన్సులను సిద్ధంగా ఉంచారని అన్నారు.

# యూఏఈపై దాడులను ఖండిస్తున్నా: మోదీ

➤ మొదటి పేజీ తరువాయి

తెలిపాన్నారు. ఉద్రిక్తతలు తగ్గడానికి, ప్రాంతీయ శాంతి, భద్రత, సుస్థిరతకు మద్దతిస్తామంటూ ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల తర్వాత ఇరాన్ యూఏఈతో పాటు పలు గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతిదాడులు చేసింది. ఈ తరుణంలో మోదీ తాజా పోస్ట్‌కు ప్రాధాన్యం ఏర్పడింది. మరోవైపు ఢిల్లీలోని ప్రధాని నివాసంలో భద్రతా వ్యవహారాల క్యాబినెట్ సమావేశం జరిగింది. మూడు గంటలకు పైగా సాగిన సమావేశంలో అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జైశంకర్, నిర్మల, జాతీయ భద్రతా సలహాదారు దోవల్ తదితరులు హాజరయ్యారు.

# మా పెద్దబ్బాయి పెళ్లికి రండి

### సీఎం రేవంత్ కుటుంబాన్ని ఆహ్వానించిన భట్టి

హైదరాబాద్ మార్చి1 'మా పెద్దబ్బాయి పెళ్లికి రండి' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబాన్ని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుటుంబం ఆహ్వానించింది. మార్చి 5న హైదరాబాద్‌లో భట్టి కుమారుడు సూర్యవిక్రమాదిత్య వివాహం జరగనున్న నేపథ్యంలో ఆదివారం డిప్యూటీ సీఎం తన భార్య నందినితో కలిసి జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా రేవంత్, ఆయన భార్య గీతకు వివాహ ఆహ్వాన పత్రికను అందించారు.

# ఆ తీర్పు చట్టవిరుద్ధం!

ఢిల్లీ మద్యం కేసులో ట్రయల్ కోర్టు తీర్పు అహేతుకం
974 పేజీలతో రివిజన్ పిటిషన్.. 9న విచారణ

న్యూఢిల్లీ, మార్చి 1 ఢిల్లీ మద్యం కేసులో ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సీబీఐ.. ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. 974 పేజీలతో రివిజన్ పిటిషన్ దాఖలు చేసింది. ట్రయల్ కోర్టు తీర్పు అత్యంత విస్తుగొలిపేలా ఉందని, అది చట్టపరమైన తప్పిదాలతో కూడుకున్నదని పిటిషన్‌లో సీబీఐ పేర్కొంది. "చట్టవిరుద్ధం, అహేతుకం, ప్రాథమికంగానే లోపభూయిష్టం" అంటూ తీవ్రంగా స్పందించింది. 2021-2022 ఢిల్లీ మద్యం విధానంలో అక్రమాలు జరిగాయంటూ సీబీఐ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో అప్పటి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి సిసోడియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సహా 23 మందిని నిందితులుగా చేర్చారు. సుదీర్ఘకాలం వీరిని తిహార్ జైలులో ఉంచారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసుకు సంబంధించి రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు కీలక తీర్పునిచ్చింది. అందరూ నిర్దోషులేనని తీర్పునిస్తూ జడ్జి జితేంద్రసింగ్.. సీబీఐ తీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు. దర్యాప్తు సంస్థ ఏ దశలోనూ తన విధిని సరిగా నిర్వర్తించలేదని, దర్యాప్తు అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తన తీర్పులో పేర్కొన్నారు. అయితే ఈ తీర్పుపై సీబీఐ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. తీర్పునిచ్చే సమయంలో అసలు కుట్ర కోణాన్ని ట్రయల్ కోర్టు విస్మరించిందని పేర్కొంది. "ప్రాసిక్యూషన్ సమర్పించిన బలమైన సాక్ష్యాధారాలను ట్రయల్ కోర్టు పక్కనబెట్టింది.

# సెమీస్‌కు భారత్..

➤ మొదటి పేజీ తరువాయి



జేసన్ హోల్డర్ (22 బంతుల్లో 37 నాటౌట్, 2 ఫోర్లు, 3 సిక్సులు), రోవ్‌మన్ పావెల్ (19 బంతుల్లో 34 నాటౌట్, 3 ఫోర్లు, 2 సిక్సులు), షై హోప్ (32) రాణించారు. ఈ ఓటమితో విండీస్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

### భళా శాంసన్

ఛేదనలో అభిషేక్ (10) మరోసారి స్పిన్ ఉచ్చులో చిక్కుకుని నిరాశపరచగా హోల్డర్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడబోయిన ఇషాన్ కిషన్ (10) సైతం అతడినే అనుసరించాడు. ఈ క్రమంలో సంజూ, కెప్టెన్ సూర్య (18) జట్టును ఆదుకున్నారు. అకీల్ రెండో ఓవర్లో ఫోర్, రెండు సిక్సులతో పరుగుల వేట ఆరంభించిన శాంసన్.. తన కెరీర్ ఊగిసలాటల నడుమ మరో చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడాడు. అనవసర షాట్లు ఆడి వికెట్ సమర్పించుకునే అలవాటున్న అతడు.. ఈ మ్యాచ్‌లో అలాంటి తప్పిదాలకు చోటివ్వకుండా ఇన్నింగ్స్ ఆసాంతరం బాధ్యతతో ఆడాడు. షెఫర్డ్ ఓవర్లో లాంగాన్ మీదుగా 6, 4 బాదిన అతడు.. బౌండరీతో 26 బంతుల్లోనే తన తొలి టీ20 వరల్డ్ కప్ అర్ధ శతకం నమోదుచేశాడు. 11వ ఓవర్లో బంతినందుకున్న జోసెఫ్.. సూర్యను ఔట్ చేసి 58 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరదించాడు. 10-12 ఓవర్ల మధ్య స్కోరు వేగం నెమ్మదించడంతో పాటు ఛేదించాల్సిన రన్‌రేట్ పెరుగుతుండటంతో సంజూ, సూర్య స్థానంలో వచ్చిన తిలక్ గేర్ మార్చారు. జోసెఫ్ ఓవర్లో తిలక్ హ్యాట్రిక్ ఫోర్లు బాదాడు. ఛాతీగా ఆడే క్రమంలో తిలక్.. డ్రింక్స్ విరామం తర్వాత హెట్‌మెయర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అయితే అప్పటికే క్రీజులో పాతుకుపోయిన సంజూ.. హార్దిక్ పాండ్య (17), శివమ్ దూబె (8నా) అండతో జట్టును విజయతీరాలకు చేర్చాడు.

### నిలకడ.. మెరుపులు

ఆరంభంలో ఆచితూచి ఆడిన విండీస్ బ్యాటర్లు క్రీజులో కుదురుకున్నాక మెరుపులు మెరిపించి.. ఆఖర్లో తమ మార్కు విధ్వంసంతో ఫినిషింగ్ టచ్ ఇచ్చారు. స్టార్ పేసర్ బుమ్రా మినహా నాసిరకంగా కనిపించిన భారత బౌలింగ్, ఫీల్డింగ్ తప్పిదాలను ఆసరాగా చేసుకుని పక్కా ప్రణాళికతో భారీ స్కోరు సాధించారు. ఓపెనర్‌గా ప్రమోట్ అయిన రోస్టన్ ఛేజ్.. కెప్టెన్ షై హోప్‌తో కలిసి పవర్ ప్లేలో భారత బౌలింగ్ దళాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. భారీ మెరుపులేమీ లేకపోయినా పవర్ ప్లేలో వికెట్లేమీ కోల్పోకుండా 45 రన్స్ చేసిన విండీస్.. 9వ ఓవర్లో తొలి వికెట్‌ను కోల్పోయింది. హోప్‌ను వరుణ్ బౌల్డ్ చేశాడు. బుమ్రా 12వ ఓవర్లో ప్రమాదకర హెట్‌మెయర్ (27)తో పాటు ఛేజ్‌నూ ఔట్ చేశాడు. హార్దిక్ ఓవర్లో రూథర్‌ఫర్డ్ (14) కూడా నిష్క్రమించాడు. అతడు ఔటయ్యే సమయానికి విండీస్ స్కోరు 14.1 ఓవర్లకు 119/4గానే ఉంది. కానీ ఆఖరి ఐదు ఓవర్లలో కరీబియన్లు ఏకంగా 70 రన్స్ పిండుకున్నారు. హోల్డర్, పావెల్ అభేద్యమైన ఐదో వికెట్‌కు 35 బంతుల్లోనే 76 పరుగులు జోడించి భారత్ ఎదుట భారీ లక్ష్యాన్ని నిలిపారు.

### సెమీస్‌లో ఇలా..

భారత్, వెస్టిండీస్ మ్యాచ్‌తో ప్రపంచకప్‌లో సూపర్-8 దశకు శుభం కార్డు పడింది. గ్రూప్-1 నుంచి దక్షిణాఫ్రికా, భారత్.. గ్రూప్-2 నుంచి ఇంగ్లండ్, న్యూజిలాండ్ సెమీస్ చేరాయి. గ్రూప్-2 నుంచి పాక్ నిష్క్రమించడంతో రెండు సెమీస్ మ్యాచ్‌లతో పాటు ఫైనల్ కూడా భారత్‌లోనే జరగనుంది. మార్చి 4న సౌతాఫ్రికా.. కోల్‌కతా వేదికగా న్యూజిలాండ్‌తో తలపడనుండగా ఆ మరుసటి రోజున ఇంగ్లండ్.. ముంబైలో టీమ్‌ఇండియాతో అమీతుమీ తేల్చుకోనుం ది. సెమీస్‌లో గెలిచిన జట్లు ఈనెల 8న అహ్మదాబాద్‌లో టైటిల్ పోరులో తలపడతాయి.

# నేడు అనంతగిరికి రాహుల్

➤ మొదటి పేజీ తరువాయి

అనంతగిరికి రానున్నారు. స్థానిక హరిత రిసార్ట్‌లో జరుగుతున్న తెలంగాణ, ఏపీ డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఎయిరిండియా విమానంలో ఉదయం 9.15 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్న రాహుల్.. అక్కడి నుంచి సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ప్రత్యేక హెలికాప్టర్‌లో అనంతగిరికి వెళతారు. అక్కడ తెలుత టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులతో కొద్దిసేపు ప్రత్యేకంగా సమావేశమవుతారు. అనంతరం డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారు. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై వారికి దిశానిర్దేశం చేస్తారు. దీంతోపాటు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యం కలిగిన విషయాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులతో పాటు వారి కుటుంబ సభ్యులతో కూడా రాహుల్ ముఖాముఖి మాట్లాడనున్నట్లు, వారితో కలిసి ఫొటోలు దిగనున్నట్లు సమాచారం. ఈ మేరకు సోమవారం ఉదయం 8 గంటలలోగా డీసీసీ అధ్యక్షులు తమ కుటుంబ సభ్యులను శిక్షణ శిబిరం వద్ద అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని నిర్వాహకుల నుంచి సమాచారం అందింది.

### రాజ్యసభ స్థానాలపై నిర్ణయం!

అనంతగిరిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పీసీసీల రాజకీయ వ్యవహారాల కమిటీల (పీఏసీ)లతో రాహుల్‌గాంధీ వేర్వేరుగా సమావేశం కానున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంద ని తెలుస్తోంది. అయితే పీఏసీతో భేటీలో ఈ అంశంపై చర్చ ఉండదని, అది కేవలం ఫొటో సెషన్‌గా మాత్రమే ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా, సాయంత్రం 4.30 గంటలకు రాహుల్ అక్కడి నుంచి బయలుదేరి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి సాయంత్రం 5 గంటలకు తిరిగి ఢిల్లీకి వెళతారు. ఇదిలా ఉండగా.. రాహుల్‌గాంధీ వికారాబాద్ జిల్లా పర్యటన నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నేతలంతా అనంతగిరి బాట పట్టారు. ఏఐసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదివారం మధ్యాహ్నమే అనంతగిరి చేరుకున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచంద్ రెడ్డి, సంఘటన్ సృజన్ అభియాన్ చైర్మన్ సచిన్‌రావు తదితరులు హరిత రిసార్ట్‌లో రాహుల్ పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. రాహుల్‌తోపాటు సీఎం రేవంత్ కూడా వస్తుండడంతో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

### నాగార్జున సాగర్‌కు ఖర్గే..

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సోమవారం నాగార్జునసాగర్‌లోని బుద్ధ పూర్ణిమను సందర్శించనున్నారు. అక్కడ బౌద్ధ భిక్షువులకు సంబంధించి జరిగే ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొంటున్నారు.

# యువతకు ఉపాధి మహిళలకు ఆర్థిక స్వాలంబనే లక్ష్యం

- బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష
- రాజయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ అండ్ ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



పెద్దపల్లి టౌన్ మార్చి 01 అక్షరం న్యూస్

నియోజకవర్గంలోని యువతకు మరియు మహిళలకు ఆర్థిక స్వాలంబన కల్పించడమే ధ్యేయంగా అడుగులు వేయాలని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో రీసెట్ సంస్థకు చెందిన ప్రీతి, ఉదయ్ తమ తండ్రి పీఈటి రాజయ్య స్మారకర్థం నూతనంగా నెలకొల్పిన రాజయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ ఎగ్జామినేషన్ ట్రైనింగ్ సెంటర్ అండ్ ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ ను ఆదివారం పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష, ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు డిఫెన్స్, బ్యాంకింగ్, రైల్వే రిక్రూట్‌మెంట్ వంటి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు ఇటువంటి సంస్థలు ఎంతో దోహదపడతాయని, నిర్వాహకుల కృషిని అభినందించారు. అనంతరం బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా నియోజకవర్గంలోని ప్రతి ఇంటిని సందర్శించి క్షేత్రస్థాయి సమస్యలను తెలుసుకున్నానని పేర్కొన్నారు. పెద్దపల్లిలో నిజమైన మార్పు రావాలంటే మహిళలకు ఉపాధి కల్పించడం మరియు యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచడం అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు. కేవలం ప్రభుత్వాలపైనే ఆధారపడకుండా, యువతలో కూడా ఒక తపన,యూనిటీ ఉండాలని ఆమె ఆకాంక్షించారు. గతంలో తాము చేపట్టిన డేటా సైన్స్ ప్రోగ్రామ్ ద్వారా సాధించిన విజయాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక నిపుణులను పిలిపించి శిక్షణ ఇవ్వడం ద్వారా, నెలకు 500 ట్యూషన్లు చెప్పుకునే ఒక సాధారణ ముస్లిం విద్యార్థిని నేడు ఏడాదికి రూ.5 లక్షల ప్యాకేజీ పొందే స్థాయికి ఎదిగిందని ఆమె వివరించారు.శిక్షణ పొందిన 120 మంది విద్యార్థులు నేడు ఎంఎన్‌సి కంపెనీలలో ఐటీ ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని అన్నారు. యువత అవసరాలను బట్టి మూడు విభాగాల్లో శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని ఆమె గుర్తించారు.ప్రభుత్వ ఉద్యోగాలు,ఐటీ రంగాలు,మరియు నాన్-ఐటీ,వ్యాపార రంగాలలో శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని వివరించారు. పెద్దపల్లిలోనే నిరంతరం ఇటువంటి శిక్షణలు అందేలా వివిధ ఎన్జీవోలు మరియు కంపెనీ సీఈఓలతో చర్చిస్తున్నామని,యువతను బిజినెస్ ఓనర్లుగా మార్చడమే తమ లక్ష్యమని ఉష వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఫిట్ అండ్ ఫ్యూచర్ అధ్యక్షుడు మచ్చా రాహుల్, ఉపాధ్యక్షుడు కల్వల చరణ్,స్వచ్ఛంద సంస్థ రక్షణ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి సుజిత,ది లైబ్రరీ కంపెనీ సీఈఓ చంద్ర,సుల్తానాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్ చిరంజీవి,ఆర్ఎఫ్ సీఎల్ హెచ్.ఆర్. సోమనాథ్,డాక్టర్ సురేందర్,మున్సిపల్ కౌన్సిలర్ కమల్,తోట ప్రణీత భూపతి,డేటా సైన్స్ పూర్వ విద్యార్థి రవికిరణ్,బీసీ జేఏసీ నాయకులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జోన్ లీగ్ పోటీలు

- నేడే సెమీస్ అండ్ ఫైనల్ పోటీలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 01 అక్షరం న్యూస్:

మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న లీగ్ పోటీలు ముగిశాయి. ఆదివారం కొండగట్టు జేఎన్టీయూ కరీంనగర్ జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కాలేజ్ తో మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో కొండగట్టు జేఎన్టీయూ జట్టు కరీంనగర్ జ్యోతిష్మతి జట్టుపై 144 పరువుల భారీ స్కోర్ తో గెలిచింది. మొదట కొండగట్టు జేఎన్టీయూ జట్టు 226 పరుగులు చేయగా కరీంనగర్ జ్యోతిష్మతి జట్టు కేవలం 82 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్లో నాలుగు వికెట్ తీసిన అఖిల్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. కరీంనగర్ కు చెందిన చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ జట్టు రాకపోవడంతో కొండగట్టు జేఎన్టీయూ జ్యోతిష్మతి జట్లకు వాఖోవర్ దక్కింది. ఆడిన రెండు మ్యాచ్లో గెలిచిన కొండగట్టు జయంతి జట్టు సెమీ ఫైనల్ కు దూసుకెళ్లింది. సోమవారం సెమీఫైనల్స్ అండ్ ఫైనల్ మ్యాచ్ లు జరుగుతాయని మంథని జేఎన్టీయూ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి తెలిపారు.

## సమస్య తెలిపిన వెంటనే స్పందించిన సర్పంచ్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 01 అక్షరం న్యూస్:

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గల గొల్లపల్లి లో గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న సమస్యల పైన ఆదివారం ప్రజలు సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామికి దృష్టికి తీసుకువచ్చిన వెనువెంటనే నేరుగా సమస్య ఉన్న ప్రదేశానికి వెళ్లి పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. తెలియజేసిన వెంటనే సమస్య ప్రదేశానికి వచ్చి పరిశీలించిన సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి గ కీ ప్రజలు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొయ్యడ పద్మ, సంగెం స్వామి, జంగిలి రాజేందర్ , కట్కూరి రాజు, బూడిద సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలఆరోగ్యంకోసమే ఉచిత వైద్య శిబిరం

- విజయవంతమైన శిబిరం
- 250 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు
- రోగులకు సలహాలు సూచనలు కావల సిన మందులు అందచేత



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 1/అక్షరంన్యూస్: గ్రామీణ ప్రాంతాల పేదల ఆ రోగ్యం కోసమే ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు నిర్వాహకులుమా ధవి షాపింగ్ మాల్ యజమాని రాచకొండ రామకృష్ణ తెలిపారు ఆదివారం పట్టణ కేంద్రంలోని బాలాగౌడ్ ఫంక్షన్ హాలులో నిర్వ హించిన వైద్య శిబిరం విజయవంతమైన ట్లు ఆయనతెలిపారుడాక్టర్ రాచకొండ సు హాస్ ఆధ్వర్యంలో డాక్టర్ సాయిచంద్ర ఆ ర్థోపెడిక్ సర్జన్ పల్స్ హాస్పిటల్ హైదరాబా ద్ బృందం దాదాపు 250 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి కా వలసిన మందులు వైద్య సలహాలను అం దించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా స్థానిక మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీ కాంత్ వైస్ చైర్ పర్సన్ మత్తమాల భాగ్యవ తి ప్రశాంత్ గౌడ్ 8వ వార్డ్ మున్సిపల్ కౌన్సి లర్ సిద్ది శ్రీధర్ గుప్తా హాజరై జ్యోతి ప్రజ్వల న చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు డి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవీందర్ గౌడ్ డాక్టర్ శరత్ మత్తమాల్ పిహెచ్ సి వైద్య శి బిరాన్ని పర్యవేక్షించారు అనంతరం డిఎం అండ్ హెచ్ ఓ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లారెడ్డిపట్టణంలోఇలాంటిఉచితఆరోగ్య వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీ యమన్నారుభవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలునిర్వహిస్తేప్రభుత్వం పక్షా న జిల్లా ఆరోగ్యశాఖ తప్పకుండా ఇలాంటి కార్యక్రమాలకుపూర్తి ప్రోత్సాహాన్ని అంది స్తుందన్నారు క్యాంప్ నిర్వహించినందుకు పలువురు రోగులువారివెంటవచ్చిన సహా యకులు పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తంచే శారుఈ కార్యక్రమంలోజూనియర్ డాక్టర్లు సుమనాసుష్మ వెంకటసాయి ఫైర్ అధికారి వినోద్ కుమార్ యోగాచార్యులు నాగరా జు వెంకటరమణ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వామివారి కల్యాణోత్సవం



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 01 అక్షరం న్యూస్:

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో గల సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. విశ్వ వసు నామ సంవత్సర పాల్గొన శుద్ధ త్రయోదశి నుండి చతుర్థి వరకు ఈ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామి వారి మూలవిలాటుకు పంచో పరిషత్, సహిత అభిషేకం ,గణపతి పూజ, పుణ్యాహవాచనము నవగ్రహ స్థాపన మంట పారాధన , ప్రధాన కలశ స్థాపన,ధ్వజారోహణము నిర్వహించారు. అనంతరం ఎదురు కోళ్ల ఉత్సవం పుష్కరాంశ సమూహూర్తమున శ్రీ లక్ష్మీనరసింహ కళ్యాణ మహోత్సవం వేద పండితులు రుద్రభట్ల జయంత్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా ఘనంగా నిర్వహించారు. దీనికిగాను భారీ ఎత్తున బక్తులు హాజరై పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోడికొప్పుల సత్యనారాయణ గౌడ్, సర్పంచ్ ముసుకుల నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ సదానందం, తోపాటు చింతల రాజిరెడ్డి, జనగామ హేమలత,రేకుంట్ల రవి, నరెడ్ల శ్రీనివాసరావు, మాటూరి సమ్మయ్య, తోపాటు గోదావరిఖని తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీ ఎత్తున హాజరయ్యారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు

## అమరవీరులకు ఘనంగా నివాళులు

- ఎంఆర్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి: కంతి పద్మారావు




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి1/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం ఇం దిరా నగర్ కాలనీలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో ఆదివారం ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అవుసులు బాసిన అమరవీరులకు ఎంఆర్ పిఎస్ రాష్ట్రకార్యదర్శికంతి పద్మా రావు ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఎస్సీ వ ర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరు లకు అంకితమని అన్నారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 1994లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమి తి స్థాపించినప్పటి నుండి ఆయన ఆదేశా లమేరకుప్రాణాలనుసైతంలెక్కచేయకుం డా పాటుపడుతున్నామని ఉద్యమ సమ యంలో 12 మంది ఉద్యమకారులు తమ విలువైన ప్రాణాలు కోల్పోయి వారి జీవితా లను త్యాగం చేశారని వర్గీకరణ సాధించిన తర్వాత అమరులైనటువంటి వారు తమ మధ్యలో లేకపోవడం ఎంతో బాధిస్తుందని అన్నారుఅవసరమైతే తాము కూడా వారు నడిచినదారిలోనే నడుచుకుంటామని తెలి పారు ఉద్యమఘట్టాలలో వీరోచితమైన పా త్రను పోషించి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం అమూల్యమైన ప్రాణాలను అర్పించి న అమరవీరులకు సామాజిక ఉద్యమ జో హార్లు కన్నీటి నివాళులు అర్పిస్తున్నామని అన్నారుఈకార్యక్రమంలోఆయనతో పాటుఎమ్మార్పీఎస్ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు శివనంద మాదిగతొంట సాయిలు మాదిగ నాగరెడ్డిపేట మండల అధ్యక్షుడుగుంటి గా రిభూమేష్ సత్తిగారిరమేష్ సుధాకర్ ప్ర శాంత్ సాయిరాములుమదన్ కుమార్ తది తరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్



శేరిలింగంపల్లి క్రైమ్ న్యూస్ ప్రతినిధి మార్చి 1:

మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో మౌలిక వసతులు కరువైందని బీఆర్ఎస్ నాయకులు బస్తీలను సందర్శించి స్థానికులతో మాట్లాడి సమస్యల పరిష్కార దిశగా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ శేర్లింగంపల్లి ఇంచార్జ్ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచన మేరకు ఉమ్మడి మియాపూర్ డివిజన్ లో ప్రజా సమస్యల పై పరిష్కారం కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరు కలసి నడిగడ్డ తండా లోని సేవాలాల్ మహారాజ్ గుడివద్ద పూజా కార్యక్రమం జరిపించి పాదయాత్ర మొదలు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా రోడ్లు, ఓపెన్ డ్రైనేజ్ లైన్ సమస్యలు వీటితో పాటు బస్తీ దవాఖానలో మౌలిక సదుపాయాల లోపం గమనించటం జరిగింది. ముఖ్యంగా చెత్త విపరీతంగా పేరుకుపోవడం, దాని వల్ల పిల్లల ఆరోగ్యం పాడవుతుంది అని స్థానికులు వాపోయారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, కలిదిండి రోజా, గోపరాజు శ్రీనివాసరావు, శివరాజ్, కాసాని శ్రీధర్, శ్రీనన్న, జహంగీర్, కృష్ణా నాయక్ ,సంతోషరెడ్డి, రాజు వడ్డేరాజ్, రవి, తిరుపతి నాయక్, గోపాల్ నాయక్, నర్సింగ్, వంశీ, సుధాకర్, రాజేష్, శ్రీశైలం, వరలక్ష్మి, రమేష్, హనుమంత్, శ్రీను, చందు వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కు పూరి జగన్నాథ్ ఫోటో బహుకరణ



రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చ్ 01 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావుకు ఆదివారం గ్రామానికి చెందిన కట్టేకోల్ల వాసు-సాత్విక లు పూరి జగన్నాథ్ ని చిత్రపటం బహుకరించారు. వీరు ఇరువురు ఒరిస్సా రాష్ట్రంలోని నైనీ ప్రాజెక్టు ప్రాంతంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అక్కడి నుండి పూరి జగన్నాథ్ ని చిత్రపటం తో పాటు దేవుని ప్రసాదం తెచ్చి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా సర్పంచ్ గా ఎన్నికైనందుకు శాలువాతో సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కట్టెకొల్ల సాయికిరణ్ పాల్గొన్నారు.

# వెలుగుమట్ల నిర్వాసితులకు 15లోపు పట్టాలిస్తాం..

- ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం. దళారులు ఎంతటివారైనా శిక్షిస్తాం..
- బాధితులకు అండగా నిలుస్తాం... మంత్రి పొంగులేటి.
- వెలుగుమట్ల వంటి సంఘటనలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్నాయి వాటిని రాష్ట్ర ప్రజలు గమనించాలి.
- దళారుల చేతిలో మోసపోవద్దు... మంత్రి పొంగులేటి.









ఖమ్మం / ఖమ్మం టౌన్ / మార్చి 1 / అక్షరం న్యూస్ – :

ఆదివారం ఖమ్మం ఐడిఒసి వేదికగా వెలుగుమట్ల బాధితులతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఆవేదనను విని, భరోసానిచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. వెలుగుమట్ల భూముల విషయంలో పనిగట్టుకుని ఒకే కోణంలోనే కొన్ని పత్రికలు, ఛానల్స్ వార్తకథనాలను






వండీ, వార్చాయి తప్ప నిజాలను వెలుగులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేయలేదు అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.వాస్తవానికి ?వెలుగుమట్ల భూదాన్ భూముల్లో కొన్నేళ్లుగా దళారుల ఉచ్చులో చిక్కి, అప్పుల పాలై నిరుపేదలు అనుభవిస్తున్న నరకయాతను గ్రహించలేదు అని రెక్కాడితే గానీ డొక్కాడని వారు రూ. 30 వేల నుంచి రూ. 8 లక్షల వరకు అప్పులు చేసి దళారులకు చెల్లించారు అని పట్టాలొస్తాయని నమ్మబలికి పేదలకు ఆశ చూపెట్టి దానినే ఆసరా చేసకుని నట్టేట ముంచారు అని అన్నారు. పడగొట్టడానికి కొన్ని గంటల ముందు కూడా కొందరు 4నుంచి 5 లక్షల రూపాయలు వసూలు చేశారు దుర్మార్గులు. తీరా ఇల్లు కట్టుకున్నాక అధికారులు వచ్చి కూల్చేయడంతో వారంతా రోడ్డున పడ్డారు అని ఆయన అన్నారు.అప్పులు చేసి నిర్మించుకున్న ఆశల గూడు కూలిపోయిందని ఆవేదన చెందుతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటది. అర్హులైన ప్రతి పేదవాడికి ఈ నెల 15వ తేదీలోపు ఇళ్ల స్థలాల పట్టాలతో పాటు రూ. 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం అని మంత్రి అన్నారు.కేవలం ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడమే కాకుండా, కొత్తగా నిర్మించే కాలనీల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం. రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీతో పాటు అంగన్వాడీ, పాఠశాలలను వంటి మౌళిక వసతులను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంది. అని నియోజకవర్గాల వారిగా బాధితులను గుర్తించి, వారి వారి ప్రాంతాల్లోనే గౌరవప్రదమైన వ్ర నరావాసం కల్పిస్తాం. సుమారు 31 ఎకరాల భూదాన్ భూముల్లో గత ఎనిమిదిన్నర సంవత్సరాల నుంచి, ఏడెనిమిది నెలల నుంచి వచ్చి గుడిసెలు వేసకున్నరని తెలిసింది. సర్వేలో 720 కుటుంబాలకు సంబంధించి డిటైల్డ్ సర్వే చేయడం జరిగింది అని అన్నారు.రాజకీయాల కోసం పేదలను కవచంలా వాడుకోవడం కంటే మూర్ఖత్వం మరొకటి లేదు. శవాలమీద చిల్లర వేరుకునే రాజకీయాలు చేస్తున్నది ప్రధాన ప్రతిపక్షం అని అన్నారు.వెలుగుమట్ల బాధితులను పరామర్శ పేరుతో మీరు డ్రామాలు చేసారు తప్ప గతంలో జరిగిన యథార్థాన్ని వారికి తెలియజెప్పారా..? వారికి ఈ కష్టం ఎందుకు వచ్చిందో ఆలోచించారా..? నిజంగా వెలుగుమట్ల బాధితులపై మీకు చిత్త శుద్ధి ఉంటే ఆనాడు 10 సంవత్సరాలు మీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏం చేశారు.. ఇప్పుడొచ్చి దొంగ హామీలిస్తున్నరు కాని అప్పుడే ఎందుకు పట్టాలు ఇవ్వలేదు ? ఎందుకు ఇండ్లు కట్టించలేక పోయారు? అక్కడ పేదలు కనీసవసతులు లేకుండా బిక్కుబిక్కుమని బ్రతికినప్పుడు మీ కండ్లు దొబ్బాయా..? మీకు పేదలంటే గౌరవము లేదు మీహయాంలో వారిని పట్టించుకోకపోగా మీరు కూడ వారి గుడిసెలు కూల్చింది వాస్తవం కదా అని మంత్రి పొంగులేటి అన్నారు. పేదవాడి ప్రభుత్వం పేటెంట్ మాది పేదవాడి కష్టం తెలిసిన ప్రభుత్వం మాది ఇప్పటికీ వెలుగుమట్ల బాధితులను ఆదుకునే ప్రభుత్వం కూడ మాదే అని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.







# కన్నులపండువగా శ్రీ తిరుమలనాథ స్వామి కల్యాణ మహోత్సవం.....


- **కళ్యాణం సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కడియం**

జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) మార్చి01:

స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ తిరుమలనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ఆశీర్వచనాలు అందజేశారు. ఆ తర్వాత శ్రీ తిరుమలనాథ స్వామి వారికీ కళ్యాణ పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ వేడుకను తిలకించారు.

అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.... శ్రీ తిరుమలనాథ





కళ్యాణమహోత్సవానికి హాజరై స్వామి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తిరుమలనాథ స్వామి ఆశీస్సులతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ శాంతులతో ఉండాలని ప్రార్థించారు. రానున్న రోజులలో శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన వసతులు కల్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నీల నర్సింహులు, ఈవో వంశీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జులుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, వైస్ చైర్మన్ నీల రాజమ్మ గట్టయ్య, కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడగింపు

- పాఠశాల ప్రిన్సిపల్ : గాంధీ




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్1/అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్షకు చివరి తేదీని ఈ నెల10వతేదీవరకు పొడిగించినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ గాంధీ ఒక ప్రకటనలో తెలిపారు ప్రస్తుతం 5వ తరగతి చదువు తున్న విద్యార్థిని విద్యార్థులు ఇంకా ఎవరై నా దరఖాస్తు చేసుకొనట్లయితే ఈ సదుపా యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూ చించారు ఆసక్తిగల విద్యార్థులు అప్లికేషన్ చేసుకోవడానికి వెబ్సైట్ టిజిఎంఎస్ ఎస్సీ తెలంగాణ గవర్నమెంట్ ఎస్సీ ఎస్టీ బీసీ సీ డబ్ల్యూ పిహెచ్చి విద్యార్థులకు పరీక్ష ఫీజు 125 రూపాయలుగా ఓసి విద్యార్థులకు 2 00 రూపాయలు పరీక్ష రుసుము చెల్లించా లని అన్నారు

# ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా చెల్పూరి విష్ణుమాచారి



కరీంనగర్ /చిగురుమామిడి/మార్చ్ 01 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా చెల్పూరి విష్ణుమాచారి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మరియు గౌరవ అధ్యక్షుడిగా అప్పాల ముత్యం, ప్రధాన కార్యదర్శిగా పోతార వేణి కుమార్, ఉపాధ్యక్షుడిగా అందే సారయ్య, సలహాదారుడిగా కాంతాల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లుగా కూన రామస్వామి,కూన రాజు, పోతార వేణి శ్రీనివాస్,ముక్కెర అనిల్, బురికి సంతోష్, అప్పల సంపత్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు చేల్పూరి విష్ణుమాచారి మాట్లాడుతూ ట్రాక్టర్ యజమానుల సమస్యల పరిష్కారం కోసం తనవంతుగా కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్, ఉప సర్పంచ్ అనిల్, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదే రఘునాథ్ రెడ్డి , మాజీ అవార్డు సభ్యులు అందే సురేష్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యజమానులు మంద శ్రీనివాస్, అందే పోచయ్య, తిరుపతి, రాజు శ్రీశైలం అనిల్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితుడిని పరామర్శించిన మునిసిపల్ చైర్మన్






కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ మార్చ్1/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధి లోని5వ వార్డు గండిమాసానిపేట గ్రామాని కి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మొహ మ్మద్ అబ్దుల్ మోయిస్ రెండు రోజుల క్రి తం బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డా రు స్థానికులు కుటుంబ సభ్యులుఅతనిని వెంటనే స్థానిక వెంకటేశ్వర హాస్పిటల్ కు తరలించగా పరిస్థితి విషమించడంతో మె రుగైన చికిత్సకొరకు హైదరాబాద్ లోని జి మ్ కేర్ హాస్పిటల్ కుతరలించారు విష యం తెలుసుకున్న ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అం దించాలని కోరారు అనంతరం కుటుంబ స భ్యులతో మాట్లాడి వారిలో ధైర్యాన్ని కల్పిం చారు

## స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు గారి సతీమణి సుశీల ఆశీస్సులు తీసుకున్న పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లన్న



పెద్దపల్లి టౌన్ మార్చి 1 అక్షరం న్యూస్;

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లన్న తోటి కౌన్సిలర్లతో కలిసి సుల్తానాబాద్ లో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజుమల్లు గారి సతీమణి సుశీల ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు గారి తనయుడు బిరుదు కృష్ణ పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లన్న కు పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు పూదరి అనూష మహేందర్, పూరెళ్ల శైలజ సుధాకర్, తూముల లత సుభాష్, దేవనంది రమాదేవి అంజన్న, మొలుగూరి కమల్, అక్కపాక సుజాత క్రాంతి కుమార్, మంథని నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరుల ఆశయాలను కొనసాగించాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 01:

మాదిగ అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి ఆశయాలను కొనసాగించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం మాదిగ అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అనంతరం కొవ్వత్తులతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్, దర్శనాల రవి, బైరపాక నర్సిం గరావు, సింగపురం అఖిల్, శాద శ్రీనివాస్, గాదరి అశోక్, కడారి సతీష్, శ్యామ్, మల్లయ్య, కుమార్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుపై అధికారుల స్పందన

- అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ఆంజనేయులు సాగర్



శేరిలింగంపల్లి క్రైమ్ ప్రతినిధి మార్చి 1: అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని స్మశాన వాటికలో మౌలిక వసతులపై గత వారం అంజయ్య నగర్ వాసులు, డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ ఆధ్వర్యంలో అడిషనల్ కమిషనర్ కి ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు కు అధికారులు ఆదివారం స్మశాన వాటికను పరిశీలించారు, ఏఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ మౌలిక వసతులను తక్షణమే కల్పిస్తామని హామీ ఇచ్చారు. వారికి ఆంజనేయులు సాగర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ డివిజన్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి అందరిని కలుపుకుని డివిజన్ అభివృద్ధి కొరకు కృషి చేస్తామని అన్నారు. అంజయ్య నగర్ డివిజన్ అభివృద్ధి కొరకు అందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ తో పాటు సిద్ధిక్ నగర్ జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, సంతోష్, చందు , దిలీప్, సాయి పాల్గొన్నారు.





# ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం...

- చర్లలో రూ. 10.70 కోట్లతో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపనచేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

భద్రాద్రి కొత్తగూడెం / చర్ల / మార్చి 1 / అక్షరం న్యూస్ –

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో ఆదివారం నాడు రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం నూతన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో రాహుల్, తో కలిసి మంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 10 కోట్ల 70 లక్షల రూపాయల స్టేట్ గవర్నమెంట్ ఫండ్ నిధులతో ఈ అత్యాధునిక ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. శంకుస్థాపన అనంతరం ఆసుపత్రిలో అంకితభావంతో పనిచేస్తున్న వైద్యులను, సిబ్బందిని మంత్రి పొంగులేటి ప్రత్యేకంగా అభినందించారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వారు అందిస్తున్న నిస్వార్థ సేవలను కొనియాడుతూ, వారికి ప్రభుత్వం తరపున ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, చర్ల మండలంలోని మారుమూల ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు . వైద్యులు, సిబ్బంది చేస్తున్న కృషి గర్వించదగ్గదని, భవిష్యత్తులో ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల సహకారాన్ని అందిస్తుందని హామీ ఇచ్చారు. ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన చికిత్స అందించాలని మంత్రి ఈ సందర్భంగా వైద్యులకు సూచించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేసిందని తెలిపారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి అందుబాటులోకి వస్తే మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు స్థానికంగానే లభిస్తాయని ఆయన అన్నారు .ఏజెన్సీ ప్రాంతాల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ నూతన భవనం అందుబాటులోకి వస్తే స్థానిక గిరిజనులకు మరియు ప్రజలకు పెద్ద ఊరట లభిస్తుందని ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తెలిపారు . ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఓ రవి బాబు, స్థానిక సర్పంచ్ పూజారి సామ్రాజ్యంఈ అన్ని శాఖల జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.









# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల గెలుపే లక్ష్యంగా పని చేయాలి
- కల్వచర్ల నూతన గ్రామ కమిటీ ఎన్నిక
- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 01 అక్షరం న్యూస్:

రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసి గెలిపి లక్ష్యంగా పనిచేయాలని

మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు, రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రోడ్డ బాపన్న ఆధ్వర్యంలో కళాశాల గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ అధికార ప్రకటన చేశారు గ్రామ శాఖ అధ్యక్షుడు రెండ్ల కృష్ణమూర్తి,ఉపాధ్యక్షులు బండ సంపత్, బూడిద రాజేందర్, అనవైన మొగిలి, వేముల సంపత్ ప్రధాన కార్యదర్శి జంగిలి తిరుపతి,కార్యదర్శి జంగ సందీప్,కోశాధికారి పోల్ దాసర మహేష్ అధికార ప్రతినిధి కాటా రాజేందర్,ప్రచార కమిటీ వేము అంజి,గౌరవ అధ్యక్షులు వీర వేణి రాజమౌళి గౌడ్, వేముల వెంకటేశ్వర్లు లను ఏకంగా ఎన్నుకోవడం జరిగింది. సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ..., గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం ద్వారా రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్వచర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా బిజెపి రాష్ట్ర నేత పైడి ఎల్లారెడ్డి జన్మదిన వేడుకలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 1/అక్షరంన్యూస్: బిజెపి రాష్ట్ర నాయకుడు శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి జన్మదిన వేడుకల ను ఆదివారంఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బి జెపి నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికి త్సపొందుతున్నరోగులకు బ్రెడ్ ప్యాకెట్లను పండ్లను పంపిణీ చేశారు అనంతరం పట్ట ణ కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో బి జెపి నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను ని ర్వహించారు

ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జపాన్ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి ఎల్ల ప్పుడు ప్రజాసేవలో ముందు ఉంటారని ఆ యన నిజమైనప్రజాసేవకుడని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నర్సింలు పట్టణ అధ్యక్షుడు దివిటి రాజేష్ బిజెపి సీనియర్ నాయకులు దేవేందర్ బా ల్ రాజ్ వంగపల్లి కాశీనాథ్ నాగిరెడ్డిపేట మాజీ ఎంపీపీ రాజ్ దాస్ తదితరులు బి జెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ ఆహారాలను రోజూ తీసుకుంటున్నారా..? అయితే క్యాన్సర్ వస్తుంది జాగ్రత్త..

ప్రస్తుత కాలంలో అతి భయంకరమైన వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. పర్యావరణం, జన్యుమార్పులు ఈ వ్యాధి బారిన పడేలా చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. వీటితో పాటు మనం తీసుకునే ఆహారం కూడా నిశ్శబ్దంగా క్యాన్సర్ బారిన పడేలా చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆరు రకాల రోజు వారి ఆహారాలను మన ప్లేట్ నుండి తీసేయడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్యంపై తీవ్రమైన సానుకూల ప్రభావం ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు. క్యాన్సర్ కు కారణమయ్యే ఆహారాల గురించి అలాగే వాటికి బదులుగా తీసుకోదగిన ఆరోగ్యకరమైన ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

## ప్రాసెస్ చేసిన మాంసం..

ప్రాసెస్ చేసిన మాంసంలో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుందని చాలా మంది దీనిని ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. కానీ ప్రాసెస్ చేసిన మాంసం గ్రూప్ 1 క్యాన్సర్ కారకాల కిందికి వస్తుందని దీనిని తీసుకోవడం వల్ల ముఖ్యంగా పెద్దపేగు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఈ మాంసంలో ఉండే నైట్రేట్లు, ప్రిజర్వేటివ్స్ పేగు లైనింగ్ కణాలను దెబ్బతీయడంతో పాటు క్యాన్సర్ మార్పులను ప్రోత్సహిస్తాయి. కనుక వీటిని తీసుకోకపోవడమే మంచిదని వీటిని బదులుగా ప్రోటీన్ ఎక్కువగా ఉండే చిక్కుళ్ళు, కాయధాన్యాలు, మొక్క ఆధారిత ప్రోటీన్ ను తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఫ్లేవర్ డ్రింక్స్, అధిక చక్కెరలు ఉండే శీతల పానీయాలు రక్తంలో చక్కెర స్థాయిలతో పాటు దీర్ఘకాలిక మంటను పెంచుతాయి. ఇవి క్యాన్సర్ పురోగతిని కూడా వేగవంతం చేస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల రొమ్ము, ప్యాంక్రియాటిక్, పెద్ద ప్రేగు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కనుక వీటికి బదులుగా కొబ్బరి నీరు, ఇంట్లో తయారు చేసిన చక్కెర లేని జ్యూస్ లు, హెర్బల్ టీ లు తీసుకోవడం మంచిది.



## డీప్ ఫ్రై చేసిన ఆహారాలు..

డీప్ ఫ్రై చేసిన ఆహారాలు ముఖ్యంగా తిరిగి ఉపయోగించిన నూనెలో చేసిన ఆహారాల్లో అక్రిలామైడ్ ఏర్పడుతుంది. ఇది వాపును ప్రేరేపించే, క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే సమ్మేళనం. తరచూ డీప్ ఫ్రై చేసిన ఆహారాలను తీసుకోవడం వల్ల క్యాన్సర్ కు అనువైన వాతావరణం ఏర్పడుతుంది. కనుక వీటికి బదులుగా బేకింగ్ చేసిన ఆహారాలను, ఆలివ్ నూనె ఉపయోగించి చేసిన ఆహారాలను, కాల్చిన కూరగాయలను తీసుకునే ప్రయత్నం చేయాలి. గ్రిల్ చేసిన మాంసం హెటెరోసైక్లిక్ అమైన్ లు, పాలీసైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్ లను ఉత్పత్తి చేస్తుంది. ఇది డీఎన్ఏ దెబ్బతినేలా చేసి క్యాన్సర్ బారిన పడేలా చేస్తుంది. కనుక ఆవిరి మీద ఉడికించడం లేదా బేకింగ్ చేయడం చేయాలి. ఒకవేళ గ్రిల్ చేయాల్సి వస్తే మాంసాన్ని ముందుగానే మ్యారినేట్ చేయడం వల్ల హానికారక సమ్మేళనాలు విడుదల అవ్వకుండా ఉంటాయి.

## ఆల్కహాల్..

ఆల్కహాల్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఆల్కహాల్ తీసుకోవడం వల్ల ఈస్ట్రోజన్ స్థాయిల్లో మార్పులు వస్తాయి. శరీరం డీఎన్ఏ మరమ్మత్తులో కీలక పాత్ర పోషించే ఫోలేట్ వంటి కీలక పోషకాలను గ్రహించే సామర్థ్యం కోల్పోతుంది. కనుక ఆల్కహాల్ ను తీసుకోవడం తగ్గించాలి. దీనికి బదులుగా కూరగాయల జ్యూస్ లను, పండ్ల జ్యూస్ లను తీసుకోవాలి. ప్యాక్ చేసిన చిరుతిండ్లు, ఇన్‌స్టంట్ ఆహారాలు క్యాన్సర్ బారిన పడేలా చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వీటిలోకృత్రిమ సంకలనాలు, శుద్ధి చేసిన చక్కెరలు, అనారోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి దీర్ఘకాలిక మంటను కలిగిస్తాయని ఇది క్రమంగా క్యాన్సర్ గా మారుతుందని వైద్యులు చెబుతున్నారు. ఈ విధంగా ఈ ఆరు రకాల ఆహారాలు మనల్ని క్యాన్సర్ బారిన పడేలా చేస్తాయని కనుక వీటిని తీసుకోవడం తగ్గించాలని లేదా పూర్తిగా మానేయాలని వైద్యులు సలహా ఇస్తున్నారు.

# ఇంటి కాలుష్యం... ఇంతింత కాదయా!

'గృహమే కదా స్వర్గసీమ' అనుకుంటారు. కానీ ఆ ఇల్లే ఓ కాలుష్యకారకం అని తెలిస్తే... అనారోగ్యానికి కారణం ఆ ఇంటి వాతావరణమే అయితే... ఊహించుకోవడానికే భయమేస్తోంది కదూ! కానీ అదే నిజం. బయటి కాలుష్యం కన్నా ఇంటి కాలుష్యం అనేక జబ్బులకు కారణమవుతోంది. బయటి కన్నా ఇంట్లో 12 రెట్లు ఎక్కువ కాలుష్యం ఉంటున్నట్టు ఓ అధ్యయనంలో తేలింది.

## ఇంట్లో కొవ్వొత్తి వెలిగిస్తున్నారా?

అది మీకు అనుకోకుండా వచ్చే జబ్బులకు కారణం కావొచ్చు. ఇంట్లో సువాసల కోసం రూమ్ ఫ్రెషనర్ వాడుతున్నారా? మీ జలుబు, దగ్గు, తలనొప్పికి అదే మూలం కావొచ్చు. ఇంట్లో ఫ్లోరింగ్‌ని రోజూ లిక్విడ్‌తో తుడుస్తున్నారా? మీ పిల్లలకు ఆస్తమాను తెచ్చిపెట్టేది ఆ లిక్విడే కావొచ్చు. సాధారణంగా కాలుష్యం అనగానే బయటే ఉంటుందని అనుకుంటాం. దాన్ని తప్పించుకుని ఇంటికి చేరితే ఇండోర్ పొల్యూషన్ కాటేసేందుకు సిద్ధంగా ఉంటోంది. చాలామంది తరచుగా అనారోగ్యానికి గురి కావడానికి ఇంట్లోని కాలుష్యమే కారణమని అంటున్నారు పర్యావరణ నిపుణులు. ఇంట్లో వాడే లిక్విడ్‌లు, కొవ్వొత్తులు, రూమ్ ఫ్రెషనర్ల లాంటివి అనేకం కాలుష్య రూపంలో జబ్బులకు కారణమవుతున్నాయి.

## ఎందుకలా?

ఇంటి ఫ్లోరింగ్ రోజుకోసారైనా లిక్విడ్ వేసి శుభ్రం చేస్తారు. ఈమధ్యకాలంలో పాత్రలు శుభ్రం చేసేందుకు లీటర్ల కొద్దీ డిష్‌వాష్ లిక్విడ్ వాడేస్తున్నారు. వాష్‌రూమ్ కడగడానికి మరో లిక్విడ్, కమోడ్‌కు ఇంకోటి... వీటికి తోడు గదిలో సువాసనల కోసం రూమ్ ఫ్రెషనర్, రాత్రయితే దోమల నుంచి కాపాడుకోవడం రీపెల్లెంట్ ఆన్ చేయాల్సిందే. బాత్రూమ్‌లో నిమ్మ సువాసనలు వెదజల్లే ఎయిర్ ఫ్రెషనర్‌ను వేలాడదీస్తారు. ఈ దృశ్యాలన్నీ ఏ ఇంట్లో చూసినా కనిపించేవే. అయితే వాటివల్ల ఇల్లంతా రసాయనాలమయం అయిపోతోందని ఎప్పుడైనా ఆలోచించారా? వాటితోనే అనారోగ్యాన్ని 'కొని' తెచ్చుకుంటున్నారని నిపుణులు అంటున్నారు. ఇంట్లో కాలుష్యానికి రోజూ ఉపయోగించే ఈ రకరకాల లిక్విడ్‌లే కారణమవుతున్నాయని అధ్యయనాల్లో తేలింది. రసాయనాలు ఇంటిని మెరిసేలా చేస్తాయి కావచ్చు కానీ, వాటిలో కనిపించని విషపదార్థాలు దాగి ఉంటాయి. తరచుగా పిల్లలు అనారోగ్యానికి గురికావడానికి, జలుబు, దగ్గు వంటివి విడవకుండా వేధించడానికి రసాయనాలే కారణం.

## ఎయిర్ ఫ్రెషనర్స్

ఇంట్లో అడుగుపెట్టగానే ఆహ్లాదానిచ్చే సువాసనలు రావాలి. ఆ సువాసనలతో ఇల్లంతా ఫ్రెష్‌గా ఉన్న అనుభూతి కలగాలి. ఇందుకోసం ఎడాపెడా ఎయిర్‌ఫ్రెషనర్లను ఆశ్రయిస్తుంటారు చాలామంది. నిజానికి ఎయిర్‌ఫ్రెషనర్లతో వచ్చే పరిమళాల్ని పక్కన పెడితే, వాటివల్ల విడుదలయ్యే ప్రమాదకరమైన గ్యాస్ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. వీటి ప్రభావం పాసివ్ స్మోకింగ్‌తో సమానం. రూమ్ ఫ్రెషనర్లలో ఇథైలెన్ బేస్డ్ గ్లైకాల్ ఎక్కువ మొత్తంలో ఉంటున్నట్టు ఇటీవల ఒక అధ్యయనంలో తేలింది. ఇది నరాల సమస్యలు, నీరసం, వాంతులు, ఎనీమియా వంటి వాటికి కారణమవుతుంది. చిన్నపిల్లలు సహా మహిళలు, వృద్ధులపై వీటి ప్రభావం ఎక్కువ. శ్వాసకోశ వ్యవస్థపై ప్రభావం చూపడమే కాకుండా, పునరుత్పత్తి వ్యవస్థపై దుష్ప్రభావాలను కలగజేస్తాయి.

## 'క్లీనింగ్' ఉత్పత్తులు



ఇంటి ఫ్లోరింగ్‌ను శుభ్రం చేసేందుకు ఒక లిక్విడ్. కిచెన్ టాప్‌ను శుభ్రం చేసేందుకు మరో లిక్విడ్. వాష్‌రూమ్‌ను కడిగేందుకు ఇంకో లిక్విడ్. ఇలా రకరకాల లిక్విడ్‌లతో ఇంటిని శుభ్రంగా ఉంచుకుంటున్నామని అనుకుంటాం. కానీ మనకు తెలియకుండానే ఇంట్లోకి రకరకాల ప్రమాదకరమైన రసాయనాలను కొని తెచ్చుకుంటున్నాం. క్లీనింగ్ ప్రొడక్ట్స్‌లో ఆల్కహాల్, అమ్మోనియా, క్లోరిన్, పెట్రోలియం ఆధారిత ద్రావకాలు, రసాయనాలు ఉంటాయి. వీటిని పీల్చినా, తాకినా ప్రమాదమే. కళ్ల మంటలు, గొంతునొప్పి, తలనొప్పికి కారణమవుతాయి. ఇంటి క్లీనింగ్ ఉత్పత్తులు ప్రమాదకరమైన అస్థిర సేంద్రియ సమ్మేళనాలను విడుదల చేస్తాయి. ఇవి అలర్జీ, ఆస్తమా, శ్వాసకోశ సమస్యలతో పాటు ఇతర అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయి. కాబట్టి వీటిని అతిగా వాడటం శ్రేయస్కరం కాదు.

## ఆరోగ్యంపై రంగు పడుద్ది...

అప్పుడే రంగులు వేసిన ఇంట్లోకి అడుగుపెట్టి చూడండి. ఘాటైన వాసన ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. కళ్లు, ముక్కు ఇరిటేషన్‌కు గురవుతాయి. దానికి కారణం గాలిలో శక్తిమంతమైన న్యూరోటాక్సిన్ ఉండటమే. ఈ న్యూరోటాక్సిన్ విడుదలకు కారణం రంగుల్లో అస్థిర సేంద్రియ సమ్మేళనాలను (వీఓసీ) ఉపయోగించడం. ఇవి రంగులు వేసిన తరువాత కొన్ని వారాల పాటు ఆఫ్ గ్యాస్‌ను సృష్టిస్తాయి. దీనివల్ల తలనొప్పి, తలతిరగడం, వికారం, అలసట, స్కిన్ అలర్జీ వంటి సమస్యలు తలెత్తుతాయి.

## కొవ్వొత్తులు వెలిగిస్తే...

అతిథులొస్తున్నారంటే ఇల్లు ఆకర్షణీయంగా కనిపించేలా తీర్చిదిద్దుతారు. పరిమళాలు వెదజల్లేందుకు క్యాండిల్స్ వెలిగిస్తారు. ఇంట్లో పార్టీ ఉంటే కనుక పదుల సంఖ్యలో కొవ్వొత్తులతో ఇంటిని అలంకరిస్తారు. నిజమే! ఒక్క క్యాండిల్ ఇంటి లుక్‌నే మార్చేస్తుంది. ఇది ఎవ్వరూ కాదనరు. కానీ అవే క్యాండిల్స్ ఆరోగ్యానికి హానిచేసే గ్యాస్‌లతో గదిని కాలుష్యం చేస్తాయి. క్యాండిల్స్‌ను మండించడం వల్ల అతి సూక్ష్మమైన కార్బన్ కణాలు గాలిలోకి విడుదలవుతాయి. వాటిని పీల్చినప్పుడు శ్వాస సంబంధ సమస్యలు మొదలవుతాయి. ఇదిలా ఉంటే సాధారణ కొవ్వొత్తులతో పోలిస్తే సెంటెడ్ క్యాండిల్స్ ఇంకా ప్రమాదకరం. లావెండర్, జాస్మిన్, శాండల్‌వుడ్ వంటి సువాసనలు విశ్రాంతితో పాటు ఉత్తేజానిస్తాయి. అయితే ఎక్కువ సుగంధాలను వెదజల్లే క్యాండిల్స్ ఇంట్లోని గాలి నాణ్యతపై నెగిటివ్ ప్రభావాన్ని చూపిస్తాయి. వాక్స్ నుంచి విక్ వరకు సెంటెడ్ క్యాండిల్ ఏదైనా గాలిలోకి హానికరమైన రసాయనాలను విడుదల చేస్తాయి. కాబట్టి సెంటెడ్ క్యాండిల్స్‌ను వెలిగించే ముందు ఒక్కసారి ఆలోచించాలి. వీటితో పాటు పారాఫిన్ వాక్స్ క్యాండిల్స్ సురక్షితమేనా? అంటే కాదనే చెప్పాలి. 'ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ట్రాఫికల్ డిసీజ్ అండ్ హెల్త్' 2017లో నిర్వహించిన అధ్యయనం ప్రకారం పారాఫిన్ క్యాండిల్స్ వెలువరించే హానికారక పదార్థాలు మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. చాలావరకు క్యాండిల్స్ పెట్రోలియం ఉప ఉత్పత్తి అయిన పారాఫిన్‌తో తయారవుతాయి. ఈ క్యాండిల్స్‌ను మండించడం వల్ల అల్కేన్స్, ఎసిటోన్, బెంజిన్, టాలిన్ అనే కార్సినోజన్లు విడుదలవుతాయి. వీటిని పీల్చినప్పుడు ఊపిరితిత్తుల్లోకి చొచ్చుకుపోయి రక్తప్రవాహంలోకి శోషించబడతాయి. ఫలితంగా అలర్జీలు, ఆస్తమా, గుండెజబ్బులు, స్ట్రోక్, క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలు వంటివి వస్తాయి.

## ఎయిర్ ప్యూరిఫయర్స్ మంచివేనా?

ఇంట్లో గాలి కాలుష్యాన్ని తగ్గించేందుకు 'ఎయిర్ ప్యూరిఫయర్స్' ఉన్నాయి. అలర్జెన్‌లు, డస్ట్, ఇతర కాలుష్య కారకాలను తొలగించి ఇంట్లో గాలి నాణ్యతను పెంచుతాయు. అలర్జీ, ఆస్తమా, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారు ఇంట్లో ఎయిర్ ప్యూరిఫయర్లను ఉపయోగిస్తున్నారు. డస్ట్, పోలెన్, పెట్స్ వల్ల వచ్చే డాండర్, స్మోక్, డస్ట్‌మైట్స్, బ్యాక్టీరియా, వైరస్, రసాయనాలు, ఇతర దుర్వాసనలను ఎయిర్ ప్యూరిఫయర్ సమర్థవంతంగా తొలగిస్తుంది.

## మేలు చేసే మొక్కలు

ఇంట్లో పెంచుకునే మొక్కలు మనసుకు హాయినివ్వడంతోపాటు గాలిలో ఉన్న హానికారకాలను తొలగించేందుకు ఉపయోగపడతాయి. ఈమధ్యకాలంలో ఇంట్లో మొక్కల పెంపకానికి ప్రాధాన్యం ఇచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. 'నాసా' క్లీన్ ఎయిర్ స్టడీ పేరుతో నిర్వహించిన ఒక సర్వేలో... ఇంట్లో పెంచుకునే మొక్కలు ఎంతవరకు గాలిని శుభ్రం చేస్తాయో తెలుసుకునే ప్రయత్నం చేసింది. ఇందులో కొన్ని మొక్కలు కొన్ని కాలుష్య కారకాలను సమర్థవంతంగా తొలగిస్తున్నట్టు తేలింది. ఇటీవల పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సైతం ఒక అధ్యయనం నిర్వహించింది. ఇందులో భాగంగా గదుల్లో సింగోనియం, మనీ ప్లాంట్, అరేకియా పామ్ వంటి మొక్కలను పరిశీలించారు. ఈ మొక్కలు గదుల్లో తేమ శాతాన్ని పెంచాయి. కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్ స్థాయిలను సురక్షితమైన స్థాయిలో ఉండేలా చూశాయి. కావున సాధ్యమైనంత వరకు ఇంట్లో రసాయనాలను తగ్గించి, ఆక్సిజన్‌ను అందించే మొక్కలను పెంచితే ఇంటి కాలుష్యం నుంచి బయటపడొచ్చు.

# రాత్రి పూట వెన్నను తింటే నిద్ర బాగా పడుతుందా.. వైద్యులు ఏమంటున్నారు..?



దీప్‌వతీ । నేటి తరుణంలో సమయానికి నిద్ర పోవడం కూడా కష్టతరంగా మారిందని చెప్పవచ్చు. నిద్ర కూడా శరీరానికి చాలా అవసరం. కానీ చాలా మంది నిద్రపోవడంపై అంతలా శ్రద్ధ చూపించరు. నిద్రను విస్మరిస్తూ ఉంటారు. ఫోన్ లను ఎక్కువగా చూడడం, గంటల తరబడి టీవీలు చూడడం, రాత్రి సమయంలో ఆలస్యంగా నిద్రపోవడం వల్ల విశ్రాంతి తీసుకోవడం కష్టతరంగా మారుతుంది. అయితే ప్రస్తుతం సోషల్ మీడియాలో నిద్ర గురించి ఒక కొత్త ట్రెండ్ నడుస్తుందని చెప్పవచ్చు. పడుకునే ముందు వెన్న తినడం వల్ల బాగా నిద్ర వస్తుందని ట్రెండ్ నడుస్తోంది. అయితే రాత్రి సమయంలో వెన్న తినడం వల్ల నిజంగా నిద్ర వస్తుందా.. ఇందులో వాస్తవమెంత.. వైద్యులు దీని గురించి ఏం చెబుతున్నారో.. ఇప్పుడు తెలుసుకుందాం.

## వైద్యులు ఏమంటున్నారు..?

పడుకునే ముందు వెన్న తినడం వల్ల నిద్ర బాగా పడుతుందని, ఎక్కువ సమయం నిద్ర పోతారని చెప్పడంలో ఎటువంటి ఆధారాలు లేవని వైద్యులు చెబుతున్నారు. వెన్నలో ఎక్కువగా సంతృప్త కొవ్వులు, తక్కువ మొత్తంలో నిద్రకు ఉపయోగపడే ప్రోటీన్, ట్రిప్టోఫాన్, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. వెన్నను నిద్రకు సహాయకంగా ఉపయోగించడం సోషల్ మీడియాలో ఒక ట్రెండ్ మాత్రమే అని వైద్యులు తెలియజేస్తున్నారు. మంచి నిద్రకు క్రమబద్ధమైన అలవాట్లు చాలా అవసరమని కూడా వారు చెబుతున్నారు. అలాగే రాత్రి సమయంలో రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడం వల్ల చెమటలు పట్టడం, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి లక్షణాల కారణంగా నిద్రకు భంగం కలుగుతుంది. ఇలా చక్కెర స్థాయిలు తగ్గకుండా ఉండడానికి చాలా మంది వెన్న వంటి కొవ్వు పదార్థాలను తీసుకోవడం మంచిదని భావిస్తూ ఉంటారు. కానీ వెన్న లాంటి కొవ్వు పదార్థాలను తీసుకోవడం వల్ల క్యాలరీలు పెరగడం తప్ప ఎటువంటి ప్రయోజనం ఉండదని రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గకుండా ఉండాలంటే ప్రోటీన్, ఫైబర్, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు కలిసి ఉండే ఆహారాలను తీసుకోవాలని వైద్యులు తెలియజేస్తున్నారు.

## వీటిని తినకూడదు..

వెన్న వంటి కొవ్వు పదార్థాలు, చక్కెర వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల నిద్రకు మరింత భంగం కలిగే అవకాశం ఉందని అలాగే యాసిడ్ రిఫ్లెక్స్, అజీర్ణం, అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బులు వంటి ప్రమాదం ఉన్న వారు రాత్రి పూట కొవ్వు పదార్థాలను తీసుకోవడం మానేయాలని వైద్యులు సూచిస్తున్నారు. రాత్రి పూట ఆకలి ఎక్కువగా అవుతుంది అనుకునే వారు కేవలం కొవ్వు పదార్థాలను కాకుండా ప్రోటీన్, సంక్లిష్ట కార్బోహైడ్రేట్స్ కలిగిన ఉన్న ఆహారాలను నిద్ర పోవడానికి రెండు గంటల ముందు తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల రాత్రంతా రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. ఇక నిద్ర మెరుగుపడాలంటే ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, నిద్ర లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు ముందు స్క్రీన్ వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తరువాత కెఫిన్ వంటి ఆహారాలను తీసుకోవడం తగ్గించాలని వైద్యులు సలహా ఇస్తున్నారు.

# మహిళలకు గుడ్ న్యూస్.. నేటి నుంచే హెచ్‌పీవీ వ్యాక్సిన్ ..




ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అనారోగ్యం బారిన పడుతూనే ఉంటారు. చిన్నచిన్న అనారోగ్య సమస్యలు అయితే ఇంటికి సమీపంలోని వైద్యుడికి చూపించుకుంటాం. ఆ వెంటనే ఆరోగ్యం కుదుటపడుతుంది. కానీ ప్రస్తుతం దేశంలో అత్యధిక శాతం మంది వివిధ ప్రమాదకర క్యాన్సర్ల బారిన పడుతున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా చాలా మందిని వేధిస్తోంది క్యాన్సర్. మరీ ముఖ్యంగా మహిళలు గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యతో చాలా మంది మహిళలు మృత్యుఒడికి చేరుతున్నారు.అలాంటి వేళ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు దేశంలోని మహిళలందరికీ హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇవ్వాలని నిర్ణయించింది. 14 ఏళ్ల వయస్సు కలిగిన బాలికలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వనున్నారు. అది కూడా ఉచితంగా.. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ టీకాలు వేయనున్నారు. ఈ రోజు నుంచి అంటే.. ఫిబ్రవరి 28వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా బాలికలందరికి ఈ వ్యాక్సిన్ ఇవ్వనున్నారు.

## అసలు ఈ వ్యాక్సిన్ ఎందుకు వేసుకోవాలి.. కలిగే లాభాలు.

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ప్రధానంగా హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హ్యూ‌ఎ) అనే వైరస్ వల్ల వస్తుంది. ఇది సాధారణంగా లైంగిక సంబంధాల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. ఈ వైరస్ శరీరంలోకి చేరిన తర్వాత.. అది గర్భాశయ కణాలను క్యాన్సర్ కణాలుగా మార్చే ప్రమాదకర అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రమాదాన్ని అడ్డుకోవడానికి హెచ్‌పీవీ టీకాను ఇస్తారు. ఈ టీకాను 9 నుంచి 14 ఏళ్ల మధ్య ఉండే బాలికలకు ఇవ్వడం చాలా ఉత్తమమని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ వయస్సులో టీకా తీసుకోవడం వల్ల పిల్లలు ఈ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉండదని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే 14 ఏళ్ల వయస్సు వచ్చిన వారికి ఈ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల ఆ క్యాన్సర్ సోకే ముప్పు దాదాపుగా తగ్గిపోతుందని కేంద్రం భావిస్తోంది. చిన్న వయస్సులోనే ఈ వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల ప్రభావంతంగా పని చేస్తుందంటున్నారు. అదీకాక టీకా వారి శరీరంలో బలమైన రోగనిరోధక శక్తిని పెంచుతుందని పేర్కొంటున్నారు.

## రెండు సార్లుగా ఈ వ్యాక్సిన్..

మొదటి డోస్ తీసుకున్న ఆరు నెలల తర్వాత రెండో డోస్ తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇప్పటివరకూ ఈ వ్యాక్సిన్‌ను ప్రైవేట్ ఆసుపత్రుల్లో మహిళలకు ఇచ్చి.. వేలాది రూపాయిలు వసూల్ చేసేవారు. కానీ ఇకపై ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా మహిళలకు అందజేయనుంది. ఈ టీకా పూర్తి సురక్షితమని, ఎన్నో ఏళ్ల పరిశోధనల తర్వాతే దీనిని అందుబాటులోకి ప్రభుత్వం తెచ్చింది.

# బ్రెవిస్, స్టబ్స్ ధనాధన్.. ఏడో విజయంతో సెమీస్‌కు దక్షిణాఫ్రికా..!

పొట్టి ప్రపంచకప్‌లో ఆధిపత్యం కొనసాగిస్తున్న దక్షిణాఫ్రికా అజేయంగా సెమీస్‌కు దూసుకెళ్లింది. నాకౌట్ దశలో బలమైన భారత్, వెస్టిండీస్‌ను చిత్తు చేసిన సఫారీ టీమ్.. ఆదివారం చివరి మ్యాచ్‌లోనూ పంజా విసిరింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జింబాబ్వేను వణికిస్తూ.. 5 వికెట్లతో జయభేరి మోగించింది. స్వల్ప ఛేదనలో డెవాల్డ్ బ్రెవిస్(41) రెచ్చిపోగా.. జార్జ్ లిండే(30 నాటౌట్), ట్రిస్టన్ స్టబ్స్(21 నాటౌట్)లు హాఫ్ సెంచరీ భాగస్వామ్యంతో విజయతీరాలకు చేర్చారు. రెండేళ్ల క్రితం బార్బడోస్‌లో చేజారిన ప్రపంచకప్‌ను పట్టేసేందుకు దక్షిణాఫ్రికా ఒక్కో అడుగు బలంగా వేస్తోంది. లీగ్ దశను అజేయంగా.. అపై నాకౌట్‌లోనూ వరుస విజయాలతో గ్రూప్ ఏ నుంచి సెమీఫైనల్‌కు దూసుకెళ్లిన ఆ జట్టు చివరి మ్యాచ్‌లోనూ గర్జించింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో జింబాబ్వేను ఉతికేసింది. తొలుత ప్రత్యర్థిని 153కే కట్టడి చేసిన సఫారీలు.. ఆపై ధనాధన్ ఆటతో లక్ష్యాన్ని కరిగించారు. డెవాల్డ్ బ్రెవిస్(0 తన స్టయిల్ విధ్వంసంతో విరుచుకపడి జింబాబ్వేను ఒత్తిడిలో పడేశాడు. సికిందర్ రజా(3-29) విజృంభణతో టాపార్డర్ కుప్పకూలినా.. జార్జ్ లిండే(30 నాటౌట్), ట్రిస్టన్ స్టబ్స్(21 నాటౌట్)లు హాఫ్ సెంచరీ భాగస్వామ్యంతో ప్రొటీస్ విజయాన్ని పరిపూర్ణం చేశారు. దాంతో.. 5 వికెట్ల తేడాతో గెలుపొందిన మర్క్‌రమ్ సేన ఏడు విజయాలతో సెమీస్ సమరానికి సై అంటోంది.







### 18కే మూడు వికెట్లు

ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే ఓపెనర్ క్వింటన్ డికాక్(0)ను వెనక్కి పంపిన సికిందర్ రజా(3-29) వికెట్ల వేట కొనసాగిస్తున్నాడు. స్లో డెలివరీతో ఎడెన్ మర్క్‌రమ్(4)ను బౌల్డ్ చేసిన జింబాబ్వే సారథి.. సఫారీ హిట్టర్లను నిలువరిస్తున్నాడు. 18కే మూడు వికెట్లు పడినా.. డెవిడ్ మిల్లర్(22), డెవాల్డ్ బ్రెవిస్(41)లు దూకుడైన ఆటతో జింబాబ్వే బౌలర్లను హడలెత్తించారు. మిల్లర్‌ను ముజరబని బోల్తా కొట్టించగా.. సిక్సర్లతో చెలరేగుతున్న బ్రెవిస్‌ను రజా పెవిలియన్ చేర్చాడు. దాంతో.. 101 వద్ద దక్షిణాఫ్రికా ఐదో వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత జార్జ్ లిండే(30 నాటౌట్), ట్రిస్టన్ స్టబ్స్(21 నాటౌట్)లు ఆచితూచి ఆడారు. మరో వికెట్ పడకుండా చూసుకుంటూనే.. 50 ప్లస్ భాగస్వామ్యంతో 17.5 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించారు.

### రజా ఒక్కడే

లీగ్ ఆసాంతం.. ఆపై.. నాకౌట్ తొలి రెండు మ్యాచుల్లో శుభారంభాలు ఇచ్చిన బంగ్లాదేశ్ ఓపెనర్లు దక్షిణాఫ్రికాపై మాత్రం తేలిపోయారు. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్(15), మరుమని(7)లు విఫలమవ్వడంతో జట్టును ఆదుకునే బాధ్యత తీసుకున్నాడు కెప్టెన్ సికిందర్ రజా74). సఫారీ పేస్, స్పిన్ దళాన్నిదీటుగా ఎదుర్కొన్న అతడు.. జట్టు స్కోర్ 120 దాటించి వెనుదిరిగాడు. ఆఖర్లో మెరుపులతో జింబాబ్వే ప్రత్యర్థి ముందు 154 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది.

# చిరస్మరణీయ శతకంతో జట్టును గెలిపించి.. సగర్వంగా వీడ్కోలు..!

ఆస్ట్రేలియా మహిళా జట్టు కెప్టెన్ అలీసా హీలీ క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. మహిళా క్రికెట్ దిగ్గజాల్లో ఒకరైన హీలీ చిరస్మరణీయ శతకంతో జట్టును గెలిపించి.. పదహారేళ్ల సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు పలికింది. స్వదేశంలో భారత జట్టులో సిరీసే తనకు ఆఖరిదని ఇదివరకే ప్రకటించిన ఆమె.. వన్డే సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసి సగర్వంగా ఆట నుంచి వైదొలిగింది. కెరీర్ ఆఖరి మ్యాచ్‌లో జట్టున నడిపించడం.. ఏకంగా 158 రన్స్ చేయడం.. వన్డే ఛాంపియన్ భారత జట్టుపై 3-0తో సిరీస్ విజయం నిజంగా అద్భుతమే కదా.

ఆసీస్ దిగ్గజ వికెట్ కీపర్ ఇయాన్ హీలీ మేనకోడలైన అలీసా హీలీ 19 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసింది. ఆసీస్ దిగ్గజ వికెట్ కీపర్ ఇయాన్ హీలీ మేనకోడలైన అలీసా హీలీ 19 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసింది. 2010లో న్యూజిలాండ్‌తో సిరీస్‌లో తను తొలి మ్యాచ్ ఆడింది. వికెట్ కీపర్‌గా, విధ్వంసక ఓపెనర్‌గా జట్టులో సుస్థిర స్థానం సంపాదించుకున్న హీలీ మూడేళ్ల క్రితం కెప్టెన్సీ చేపట్టింది.

మేగ్ లానింగ్ వీడ్కోలు పలికిన తర్వాత బాధ్యతలు చేపట్టిన తన.. యాషెస్ సిరీస్‌లో 16-0తో ఇంగ్లండ్‌పై అద్భుతమైన విజయాల రికార్డు నెలకొల్పింది. హీలీ సారథ్యంలో ఆస్ట్రేలియా టీ20 ప్రపంచకప్‌లో, నిరుడు భారత్‌లో ముగిసిన వన్డే వరల్డ్‌కప్‌లో సెమీస్ చేరింది. ఈ 16 ఏళ్లలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పటివరకూ ఈ వెటరన్ బ్యాటర్ 162 టీ20లు, 126 వన్డేలు, 11 టెస్టులు ఆడింది. వికెట్ల వెనకాల చురుకుగా కదులుతూ టీ20ల్లో 126 మందిని ఔట్ చేసింది.



### మనసులో ఎన్నో భావోద్వేగాలు

'భారత జట్టుతో ఆడబోయే సిరీసే నా కెరీర్లో చివరిది. సో.. మనసులో ఎన్నో భావోద్వేగాలు కలుగుతున్నాయి. నా దేశానికి ఆడడాన్ని ఇప్పటికీ ఇష్టపడుతున్నా. అయితే.. నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన నాలోని పోరాట స్ఫూర్తి ఇప్పుడు తగ్గిపోయింది. అందుకే.. వీడ్కోలుకు సమయం వచ్చేసిందని భావిస్తున్నా. ఈ ఏడాది పొట్టి ప్రపంచకప్‌లో నేను ఆడడం లేదు. సన్నద్ధతకు సమయం తక్కువ ఉన్నందునే ఈ నిర్ణయం తీసుకున్నా. స్వదేశంలో భారత్‌తో వన్డే, ఏకైక టెస్టులో కెప్టెన్సీ వహించి నా కెరీర్‌ను ఘనంగా ముగించాలని అనుకుంటున్నా. నేను కచ్చితంగా నా సహచరులను మిస్ అవుతాను. వారితో కలిసి టీమ్ సాంగ్ పాడుతూ ఇన్నింగ్స్ ఆరంభించడం వంటివి మిస్ అవుతాను. ఆస్ట్రేలియా తరఫున ఆడడం నాకు జీవితంలో దక్కిన అత్యంత గొప్ప గౌరవం. బంగారం, ఆకుపచ్చ రంగు జెర్సీలో చివరి సిరీస్ ఆడబోతున్నందుకు గర్వంగా ఉంది' అని హీలీ తన రిటైర్మెంట్ వార్తను వెల్లడిస్తూ భావోద్వేగానికి లోనైంది.


నిరుడు భారత గడ్డపై జరిగిన వన్డే ప్రపంచకప్‌లో రెండు శతకాలు బాదిన హీలీని మహిళల ప్రీమియర్ లీగ్ వేలంలో భారీ ధర పలుకుతుందని అందరూ ఊహించారు. కానీ, అనూహ్యంగా ఆసీస్ సారథిని ఏ ఫ్రాంచైజీ కొనలేదు. దాంతో.. ఒకింత బాధకు గురైన హీలీ ఇక వీడ్కోలుకు వేళైందని గ్రహించింది. మహిళా క్రికెట్‌పై చెరగని ముద్ర వేసిన హీలీని క్రికెట్ ఆస్ట్రేలియా సీఈఓ టాడ్ గ్రీన్‌బెర్గ్ ప్రశంసించాడు. మైదానం లోపలా, వెలుపలా యువతరాన్ని ప్రభావితం చేసేలా నడుచుకున్న ఆమెను 'ఆల్‌టైమ్ గ్రేట్ క్రికెటర్లలో ఒకరి'గా అభివర్ణించాడు.

## రోజూ పరగడుపునే 30 రోజుల పాటు కొబ్బరినీళ్లను తాగితే కలిగే లాభాలు ఇవే..!

నిద్ర లేచిన తరువాత కొందరు నీరు తాగుతూ ఉంటారు. కొందరు టీ లేదా కాఫీ తాగుతారు. అయితే నీరు లేదా కెఫిన్ కు బదులుగా కొబ్బరి నీరు తాగితే ఏమవుతుందో మీకు తెలుసా. ఉదయం నిద్ర లేచిన తరువాత శరీరం డీహైడ్రేటెడ్ గా ఉంటుంది. కొబ్బరినీళ్లల్లో పొటాషియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. కనుక శరీరం త్వరగా హైడ్రేట్ అవుతుంది. దీంతో శరీరంలో ద్రవ్య సమతుల్యత మెరుగుపడుతుంది. ఉదయం పూట కొబ్బరి నీరు తాగడం వల్ల అలసట తక్కువగా ఉంటుందని కూడా వైద్యులు చెబుతున్నారు. అలాగే కొబ్బరి నీరు పొట్టకు తేలికగా ఉంటుంది. ఉదయం తీసుకోవడం వల్ల ఒత్తిడి లేకుండా జీర్ణవ్యవస్థను మేల్కొలపడానికి ఇది సహాయపడుతుంది. ఉబ్బరం తక్కువగా ఉండడంతో పాటు ప్రేగు కదలికలు ఎక్కువగా ఉంటాయి. అదే విధంగా కొబ్బరి నీరు కణాల హైడ్రేషన్ ను ప్రోత్సహిస్తుంది. ఆక్సిజన్, పోషకాలు శరీరమంతా సమర్థవంతంగా సరఫరా కావడంలో సహాయపడుతుంది. దీని వల్ల శక్తి రోజంతా స్థిరంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

### చర్మం, జుట్టు ఆరోగ్యానికి..

కొబ్బరి నీరు సహజంగానే పొటాషియంను ఎక్కువగా కలిగి ఉంటుంది. ఇది సోడియం స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. కాలక్రమేణా రక్తపోటు స్థాయిలు పెరగకుండా ఇది సహాయపడుతుంది. పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినని వారు కొబ్బరి నీరు తాగడం వల్ల శరీరానికి తగినంత పొటాషియం అంది రక్తపోటు స్థాయిలు పెరగకుండా ఉంటాయి. కొబ్బరి నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉండడంతో పాటు ఖనిజాలు కూడా ఎక్కువగా అందుతాయి. దీంతో చర్మం, జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మం, పెదవులు పొడిబారడం వంటి సమస్యలు తగ్గుతాయి. కొబ్బరినీరు తాగడం వల్ల బరువు తగ్గవచ్చా వంటి సందేహాలు కూడా చాలా మందికి వస్తూ ఉంటాయి.



## నిహారిక కొణిదెల నిర్మాణంలో 'రాకాస'..

### టీజర్‌తో అదరగొట్టిన సంగీత్ శోభన్!




యువ నటుడు సంగీత్ శోభన్ కథానాయకుడిగా, మానస శర్మ దర్శకత్వంలో రూపొందుతున్న సరికొత్త ఫాంటసీ కామెడీ డ్రామా 'రాకాస' చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ మరియు జీ స్టూడియోస్ బ్యానర్లపై మెగా డాటర్ నిహారిక కొణిదెల అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో 'ఆయ్' సినిమా ఫేమ్ నయన్ సారిక కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ సినిమాకు సంబంధించి ఆదివారం చిత్ర యూనిట్ అధికారికంగా టీజర్‌ను విడుదల చేసింది.

ఈ టీజర్ విభిన్నమైన విజువల్స్ మరియు వినోదభరితమైన అంశాలతో సినిమాపై అంచనాలను పెంచుతోంది. చిత్రంలో వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి వంటి దిగ్గజ నటులు కీలక పాత్రలు పోషిస్తుండటంతో ఈ ఫాంటసీ డ్రామాలో కామెడీ డోస్ భారీగా ఉండబోతోందని అర్థమవుతోంది. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ మూవీ నిర్మాణానంతర పనులను కూడా సమాంతరంగా పూర్తి చేసుకుంటోంది. వినూత్న కథాంశంతో వస్తున్న ఈ 'రాకాస' చిత్రాన్ని వేసవి కానుకగా ఏప్రిల్ 03వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నద్ధమవుతున్నారు.

## లగ్జరీ బంగ్లా.. సూర్య 46 టైటిల్, ఫస్ట్ లుక్ ఆన్ ది వే




లక్కీ భాస్కర్ ఫేం వెంకీ అట్లూరి కోలీవుడ్ యాక్టర్ సూర్యతో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. సూర్య 46 (రాబతీఅఝు 46)గా వస్తోన్న ఈ మూవీలో ప్రేమలు ఫేం మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట రౌండప్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రేపు ఉదయం 10:18 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. తాజా అనౌన్స్‌మెంట్ లుక్‌లో లగ్జరీ బంగ్లా మెయిన్ డోర్ ఓపెన్ చేసి ఉండటం చూడొచ్చు.సూర్య 46 చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశి, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో సూర్య టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీలో సీనియర్ యాక్టర్లు రాధికా శరత్ కుమార్, రవీనా టాండన్, భవాని శ్రే, బిజోర్న్ సర్‌రావు కీలక పాత్రలు పోషిస్తుండగా.. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రం 45 ఏండ్ల వ్యక్తికి 20 ఏండ్ల యువతికి మధ్య రిలేషన్ షిప్ నేపథ్యంలో ఉండబోతున్నట్టు సమాచారం. ఈ చిత్రంలో సూర్య పాత్ర గజినీలో సంజయ్ రామస్వామి లైన్‌లో సాగనుందని ఇన్ సైడ్ టాక్. ఈ చిత్రానికి విశ్వనాథం అండ్ సన్స్ టైటిల్‌ను ఫిక్స్ చేశారని తెలుస్తుండగా.. అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వస్తే క్లారిటీ రానుంది.

## దుబాయ్‌లో చిక్కుకున్నాం.. స్వదేశం వెళ్లేందుకు సాయం చేయండి..!

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయేల్ సైనిక దాడులతో పశ్చిమాసియా వణికిపోతోంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు యుద్ధం పాకడంతో.. దుబాయలోని వారంతా వణికిపోతున్నారు. అక్కడే చిక్కుకున్న పలువురు ప్రాణ భయంతో మమ్మల్ని కాపాడండి అని మొరపెట్టుకుంటున్నారు. యుద్ధ వాతావరణం నెలకొన్న దుబాయ్‌లోనే ఇంగండ్ల జూనియర్ జట్టు కూడా ఉండిపోయింది. దాంతో.. తమను కాపాడాలని మాజీ ఓపెనర్ జానీ బెయిర్‌స్టో ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశాడు. పశ్చిమాసియాలో శనివారం నుంచి యుద్ధ తీవ్రత కొనసాగుతోంది. యూఏఈలోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ బాలిస్టిక్ క్షిపణుల దాడులకు తెగబడుతోంది. ఈ క్రమంలోనే దుబాయ్‌లోనూ బాంబుల వర్షం కురిపిస్తోంది. అయితే.. క్రికెట్ మ్యాచ్‌కోసం వచ్చిన ఇంగ్లండ్ లయన్స్ జట్టు విమానాల రద్దు కారణంగా ఇక్కడే చిక్కుకుపోయింది. దాంతో.. భద్రతపై అందరిలో ఆందోళన నెలకొన్నందున జానీ బెయిర్‌స్టో సోషల్ మీడియాలో పోస్ట్‌తో తమ పరిస్థితిని వివరించాడు.'ఎమిరేట్స్.. చివరి ఫ్లయిట్ రద్దయ్యాక తదుపరి విమనం ఎప్పుడు? అనే సమాచారం మాకు అందలేదు. విమాన సంస్థను సంప్రదించేందుకు చాలా ప్రయత్నించాం. కానీ, ఉపయోగం లేదు. దయచేసి ఎవరైనా మాకు సాయం చేయండి. దుబాయ్‌లో ఎవరికైనా ఫ్లయిట్ సమాచారం తెలిసి ఉంటే మమ్మల్ని సంప్రదించండి' అని బెయిర్‌స్టో తన పోస్ట్‌లో అభ్యర్థించాడు. మాజీ ఆటగాడు ఆండ్రూ ఫ్లింటాఫ్‌తో కలిసి ఇంగ్లండ్ లయన్స్ కోచ్‌గా అబుధాబీ వచ్చిన బెయిర్‌స్టో తమను సురక్షితంగా తలరించాలని ప్రాధేయపడుతున్నాడు. అతడి పోస్ట్‌పై ఇంగ్లండ్ క్రికెట్ బోర్డగానీ, యూఏఈ ప్రభుత్వంగానీ ఇంకా స్పందించలేదు.

## సాంగ్ రిలీజ్‌కు ముందే రాంచరణ్ మరో సర్‌ప్రైజ్.. పెద్ది నయా పోస్ట్ వైరల్



కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ పెద్ది .ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన దర్శకత్వం వహిస్తున్నాడు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్నఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన చికిరి చికిరి సాంగ్ ఇండియాతో పాటు వరల్డ్‌వైడ్‌గా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. కాగా మేకర్స్ ఇక సెకండ్ సింగిల్ 'రై రై రా రా'సాంగ్‌ను రేపు లాంచ్ చేయనుండగా అభిమానులు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు.
ఇదిలా ఉంటే రాంచరణ్ ఊహించని సర్‌ప్రైజ్ ఒకటి సోషల్ మీడియా ద్వారా అభిమానులతో షేర్ చేసుకున్నాడు. అయితే ఈ సారి సాంగ్ గురించి కాకుండా సినిమాకు డబ్బింగ్ చెబుతున్న విషయాన్ని షేర్ చేశాడు. స్టూడియోలో డబ్బింగ్ చెబుతున్న వీడియో క్లిప్ ఒకటి షేర్ చేయగా.. డైరెక్టర్ బుచ్చిబాబు రాంచరణ్‌కు డైలాగ్స్ వివరిస్తుండటం చూడొచ్చు. ఇప్పుడీ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. పెద్ది ఏప్రిల్ 30న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీలో జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పెద్ది చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

## 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్..

**జీ5లో స్ట్రీమింగ్ ఎప్పటి నుండి అంటే..!**




మాస్ మహారాజా రవితేజ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' (దీవీజె) చిత్రానికి ఓటీటీ రిలీజ్‌కు లైన్ క్లియర్ అయింది. 2026 సంక్రాంతి సందర్భంగా జనవరి 13న భారీ అంచనాల మధ్య థియేటర్లలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. పండగ సీజన్‌లో భారీ సినిమాల పోటీ కారణంగా ఈ చిత్రం 'బిలో యావరేజ్' టాక్‌తో సరిపెట్టుకుంది. అయితే ఈ సినిమా ఓటీటీలో రిలీజ్ డేట్ విషయంలో చాలా కాలం నుండి సస్పెన్స్ కొనసాగుతూ వస్తుంది. మొదటగా ఈ సినిమా ఫిబ్రవరి 13న ఓటీటీలో విడుదల కావాల్సి ఉండగా, సాంకేతిక కారణాల వల్ల స్ట్రీమింగ్ వాయిదా పడింది.ఆ తరువాత ఫిబ్రవరి 27, మార్చి 6 అంటూ పలు తేదీలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే తాజాగా ఈ చిత్రానికి డిజిటల్ హక్కులు దక్కించుకున్న జీ5 ప్లాట్‌ఫామ్ మార్చి 13 నుంచి స్ట్రీమింగ్ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. దీంతో రవితేజ అభిమానుల్లో మరోసారి ఉత్సాహం నెలకొంది. ప్రేమకథా చిత్రాలకు పేరున్న దర్శకుడు కిషోర్ తిరుమల ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో రవితేజ ఒక సంపన్న వ్యాపారవేత్త పాత్రలో కనిపించారు. వ్యాపార పనుల నిమిత్తం తరచుగా యూరప్‌కు వెళ్లే ఆయన, అక్కడ ఓ యువతితో పరిచయం పెంచుకుంటాడు. ఆ పరిచయం ప్రేమగా మారడంతో అతని వైవాహిక జీవితంలో సంక్లిష్ట పరిస్థితులు ఏర్పడతాయి.
ఆ భావోద్వేగ సంఘర్షణలను, కుటుంబ బంధాలను, సంబంధాల విలువను దర్శకుడు వినోదాత్మకంగా మేళవించి చూపించారు. కామెడీతో పాటు ఎమోషనల్ డ్రామా కూడా సినిమాలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.ఈ చిత్రంలో ఆశికా రంగనాథ్, డింపుల్ హయతి హీరోయిన్లుగా నటించారు. వీరిద్దరి పాత్రలు కథకు కీలకంగా నిలిచాయి. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో అందించిన పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన ప్రేక్షకులు ఇప్పుడు ఓటీటీలో చూడాలని ఆసక్తిగా ఉన్నారు. రవితేజ మార్క్ కామెడీ, కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో కూడిన ఈ చిత్రం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై మంచి ఆదరణ పొందుతుందని మేకర్స్ భావిస్తున్నారు.

# హే బల్‌వంత్... బిజినెస్ హిట్ అయ్యిందా?

ప్రేక్షకులను అలరిస్తే చాలు పెద్ద స్టార్ కాస్ట్ లేకపోయినా చిన్న సినిమాలు కూడా థియేటర్లలో రాణిస్తాయి. ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' విజయాలే దానికి నిదర్శనం. ఆ సినిమాలను విడుదల చేసిన బన్నీ వాస్, వంశీ నందిపాటి మరోసారి కలిసి సుహాస్ నటించిన 'హే బల్‌వంత్' చిత్రాన్ని తీసుకొచ్చారు. సీక్రెట్ బిజినెస్ కాన్సెప్ట్‌తో చేసిన ప్రమోషన్స్ ఈ సినిమాపై ఆసక్తిని పెంచాయి. మరి ఆ బిజినెస్ నిజంగా హిట్ అయ్యిందా? సుహాస్ ఖాతాలో మరో విజయం పడిందా? రివ్యూలో చూద్దాం.సినిమా ట్రైలర్లు




**కథ గురించి:**

కృష్ణ (సుహాస్) చిన్నప్పటి నుంచే తండ్రి బల్‌వంత్ (నరేష్) చేస్తున్న బిజినెస్ చేయాలని నిర్ణయించుకుంటాడు. కానీ ఆ వ్యాపారం ఏమిటో అతనికి తెలియదు. దాన్ని దాచేందుకు బలవంత్ అతడిని బోర్డింగ్ స్కూల్‌లో పెడతాడు. చదువు పూర్తయ్యాక ఇంటికి వచ్చిన కృష్ణ, అనారోగ్యానికి గురైన తండ్రి స్థానంలో బిజినెస్ బాధ్యతలు తీసుకోవడానికి ఆఫీస్‌కు వెళ్తాడు. ఆ వ్యాపారాన్ని కళ్లారా చూసిన అతనికి పెద్ద షాక్ ఎదురవుతుంది. ఇంతకీ ఆ బిజినెస్ ఏమిటి? ఆ వ్యాపారం అతని ప్రేమ, తండ్రితో ఉన్న బంధాలపై ఎలాంటి ప్రభావం చూపిందనేదే కథ.

**విశ్లేషణ:**

నవ్విస్తూనే మనసులను హత్తుకునే కథ చెప్పాలనే ప్రయత్నం చేశాడు దర్శకుడు గోపి అచ్చర. ఈ ప్రయత్నం చాలా వరకు సక్సెస్ అయ్యింది. ఫస్ట్ హాఫ్‌లో సీక్రెట్ బిజినెస్ కామెడీ బాగా వర్క్ అవుతుంది. కృష్ణ బిజినెస్ ఐడియాలు, లవ్ ట్రాక్ సరదాగా సాగుతాయి. ఇంటర్వెల్‌కు ముందు వచ్చే ప్రకృతి వైద్యం ఎపిసోడ్ మంచి నవ్వులు పంచుతుంది. సుహాస్, సుదర్శన్, వెన్నెల కిశోర్ కలిసి చేసిన కామెడీ ట్రాక్ హైలెట్‌గా నిలుస్తుంది. ఇంటర్వెల్ ట్విస్ట్ కథపై ఆసక్తిని మరింత పెంచుతుంది.

సీక్రెట్ బిజినెస్ నేపథ్యంతో సాగిన కథ సెకండ్ హాఫ్‌లో కిడ్నాప్ డ్రామా వైపు మళ్లుతుంది.
వెన్నెల కిశోర్ లవ్ ట్రాక్, అజయ్ ఘోష్ ఇంట్లో జరిగే సన్నివేశాలు వినోదాన్ని అందిస్తాయి. డెడ్ బాడీ చుట్టూ నడిచే ఎపిసోడ్ ఇంకా బెటర్ గా వుండాల్సింది. చివరి ఇరవై నిమిషాల్లో తండ్రి-కొడుకుల భావోద్వేగాన్ని బలంగా చూపించాలనే ప్రయత్నం ఆకట్టుకునేలా ఉంటుంది.

**నటీనటుల నటన:**

సుహాస్ తనకు సూటయ్యే పాత్రలో మరోసారి మెప్పించాడు. కామెడీతో పాటు ఎమోషన్ సీన్స్‌లో కూడా ఆకట్టుకున్నాడు. శివానీ నాగారం మిత్ర పాత్రలో ఉత్సాహంగా కనిపించింది. నరేష్‌కు ఇచ్చిన ఎలివేషన్ సన్నివేశాలు వినోదంగా ఉంటాయి. సుదర్శన్ కామెడీ టైమింగ్ బాగా వర్క్ అయ్యింది. వెన్నెల కిశోర్, హర్ష వర్ధన్, అజయ్ ఘోష్ పాత్రలు కథకు వినోదాన్ని జోడించాయి.

**టెక్నికల్ విభాగం:**

వివేక్ సాగర్ సంగీతంలో పాటలు అంతగా గుర్తుండకపోయినా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కొన్ని సన్నివేశాలకు బలం ఇచ్చింది. సినిమాటోగ్రఫీ డీసెంట్‌గా ఉంది. ఎడిటింగ్ పదునుగానే వుంది. కథకు తగ్గ నిర్మాణ విలువలు కనిపించాయి.

# 'విష్ణు విన్యాసం' మూవీ రివ్యూ..

శ్రీవిష్ణుని మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే పేరుంది. దానికి తగ్గట్టే 'విష్ణు విన్యాసం' సినిమాను మొదట్నుంచీ పూర్తి వినోదాత్మక చిత్రంగా ప్రచారం చేశారు. శ్రీవిష్ణు కామెడీ మూవీ అనగానే ఆడియన్స్‌లో అంచనాలు కామన్. దాంతో నిర్మాణంలో ఉండగానే సినిమాపై హైప్ మొదలైంది. దానికి తగ్గట్టు ప్రచార చిత్రాలు కూడా సినిమాపై అంచనాలు పెంచాయి. 'విష్ణు విన్యాసం' అనే టైటిల్ పెట్టి తొలి అడుగులోనే ఆడియన్స్‌లో మార్కులు కొట్టేశాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. మరి ఇన్ని అంచనాలతో విడుదలైన 'విష్ణు విన్యాసం' అందరికీ నచ్చిందా? శ్రీవిష్ణు ఖాతాలో మరో విజయం నమోదైందా? అనే ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే.. ముందు కథలోకి వెళ్లాలి..




**కథ**

విష్ణు(శ్రీవిష్ణు) ఓ కాలేజ్‌లో ట్రైనీ లెక్చరర్‌గా పని చేస్తుంటాడు. తను పర్మినెంట్ అవ్వాలంటే అల్రెడీ అక్కడ పనిచేస్తున్న లెక్చరర్స్‌లో ఎవరో ఒకరి దగ్గర అసిస్టెంట్‌గా కొన్నాళ్లు పనిచేయాలి. తనెవరి దగ్గరైతే పనిచేశాడో.. వాళ్లకు విష్ణు ప్రవర్తన, కేపబులిటీ నచ్చితే.. వాళ్లు కాలేజ్ హై కమాండ్‌కి ప్రిఫర్ చేస్తే అప్పుడు అతను పర్మినెంట్ లెక్చరర్ అవుతాడు. దీనికోసం సర్వవిధాలా ప్రయత్నిస్తుంటాడు విష్ణు. అయితే.. విష్ణుని ఎలాగైనా కాలేజ్ నుంచి పంపించేయాలని కొందరు లెక్చరర్స్ ప్రయత్నిస్తుంటారు. విష్ణుని ఎవరి దగ్గరా చేరనీయకంపడా పావులు కదుపుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అదే కాలేజ్‌లో పనిచేస్తున్న లేడీ లెక్చరర్ మనీషా(నయన్‌సారిక) విష్ణుని తన అసిస్టెంట్‌గా చేర్చుకుంటుంది. మనీషా అదొక టైప్. అన్ని వ్యసనాలూ ఉన్నట్టు కనిపిస్తున్న మనీషా దగ్గర తప్పక పనిచేస్తుంటాడు విష్ణు. కొన్ని నాటకీయ పరిణామాల కారణంగా మనీషా, విష్ణు ప్రేమలో పడతారు. పెళ్లి కూడా చేసుకోవాలనుకుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో విష్ణుకు మనీషాకు సంబంధించిన ఓ నిజం తెలుస్తుంది. ఇంతకీ ఏవిటా నిజం? అసలు అన్ని వ్యసనాలూ ఉన్న అమ్మాయిలా మనీషా ఎందుకు కనిపించింది? అసలు శ్రీవిష్ణుకు మనీషా ఎందుకు దగ్గరైంది? మనీషాకూ, విష్ణుకీ పెళ్లి జరిగిందా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ.

**విశ్లేషణ**

ఈ కథలోని కాంప్లిట్టే వైరైటీగా ఉంది. ప్రారంభం నుంచి ప్రశ్నలతోనే కథను మొదలుపెట్టాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. జాతకాలను అతిగా విశ్వసించే హీరో.. జాతకంలో ఉండకూడని లోపం ఉన్న హీరోయిన్. ఇలాంటి ఇద్దరూ ప్రేమలో పడితే?.. గెలుపు నమ్మకానిదా? ప్రేమదా? అనేది ఈ కథలో కొత్తపాయింట్. దాన్ని దర్శకుడు మారుతీరావు వినోదాత్మకంగా చెప్పాడు. ఒకానొక దశలో హీరోయిన్ క్యారెక్టర్‌పైనే ఆడియన్స్‌కి అనుమానం కలిగేలా చేశాడు. ఈ క్రమంలో బాగా నవ్వించాడు కూడా. ఇంట్రవెల్ బ్యాంగ్‌లో అసలు విషయం రివీల్ చేసి, అందరికీ షాక్ ఇచ్చాడు. సెకాండాఫ్ అంతా అసలు కథను నడిపించాడు. చివరకు వినోదాత్మకంగా ముగింపు పలికాడు. ఓ విధంగా ఇది హీరోయిన్ కథ. ఆమె జీవితంలోకి హీరో రావడం, ఆమె జీవితానికి ఓ అర్థాన్నివ్వడంతో కథ ముగిసింది. మొత్తంగా ప్రథమార్ధం కామెడీగా, ద్వితీయార్ధం కాస్తంత కామెడీ, కాస్తంత ఎమోషన్స్‌తో సరదాగా సినిమా గడిచిపోయింది..

**నటీనటులు**

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్..

- ముస్లిం సోదరులకు మంత్రి పొంగులేటి రంజాన్ శుభాకాంక్షలు
- కూసుమంచిలో ఘనంగా ఇఫ్తార్ విందు





ఖమ్మం జిల్లా / కూసుమంచి / మార్చి 1 / అక్షరం న్యూస్ – :
మత సామరస్యానికి, సోదరభావానికి ఇఫ్తార్ విందులు వేదికలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలోని శివాలయం రోడ్డులో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి మంత్రి విందులో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రంజాన్ పవిత్ర మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609